నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ఆదివారం 21, జులై 2024
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం



## వర్షాకాలం వస్తే బిక్కుబిక్కుమంటున్న
# పాత కొత్తగూడెం ఎస్సీ కాలనీ ప్రజలు

- వర్షానికి కురుస్తున్న ఇళ్లను పరిశీలించిన సిపిఎం బృందం
- వర్షాకాలం వచ్చినప్పుడే అధికారుల హడావిడి...
- తర్వాత దళితుల ఇళ్ల సమస్య గాలికే...
- సిపిఎం టౌన్ కార్యదర్శి లిక్కి బాలరాజు...



2 లో..

**కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్‌న్యూస్) -** గత మూడు రోజులుగా ఎడతెరిపిలేని వానలకు పాత కొత్తగూడెం ఎస్సీ కాలనీలోని శిలావస్థకు చేరుకున్న ఇళ్లలోకి నీళ్లు చేరి ఇబ్బందులు పడుతున్న ప్రజల పరిస్థితిని సిపిఎం బృందం శనివారం సందర్శించి తెలుసుకుంది. ఈ సందర్భంగా సిపిఎం టౌన్ కార్యదర్శి లిక్కి బాలరాజు మాట్లాడుతూ వర్షాకాలం వచ్చిందంటే ఎస్సీ కాలనీ ప్రజలు తమ ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకొని జీవించాల్సిన భయానక వాతావరణం ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

## లోతట్టు గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



2 లో..

## శిథిలావస్థలో వంతెన.. వాగు పొంగితే అవస్థలే..



2 లో..

## అర్ధరాత్రి 108 వాహనంలో గర్భిణీ ప్రసవం

-పరిస్థితి విషమించడంతో మార్గం మధ్యలోనే పురుడు పోసిన సిబ్బంది
-పండంటి మగ బిడ్డకు జననిచ్చిన మానస
-108 సిబ్బందికి అభినందనల వెల్లువ



2 లో..

# తరగతి గదిలో చేరిన వర్షపు నీరు

## నీటిలో నిలబడి నిరసన తెలిపిన విద్యార్థులు తల్లిదండ్రులు



2 లో..

**చంద్రుగొండ, సూర్య (మేజర్‌న్యూస్) -** అధికారుల నిర్లక్ష్యంపై విద్యార్థులు, తల్లిదండ్రులు, ఆగ్రహం వ్యక్తం చేస్తూ తరగతి గదిలో నిలబడి నిరసన వ్యక్తం చేసిన ఘటన శనివారం మండలంలో జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం తిప్పనపల్లి పంచాయతీ ముస్లిం కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శనివారం కురిసిన వానకి మోకాళ్ళ లోతు నీరు పాఠశాల ఆవరణలతో పాటు తరగతి గదిలోకి చేరడంతో చేసేదేమీ లేక విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి వర్షపు నీళ్లలో నిలబడి నిరసనను తెలియజేశారు. ఇటీవల కురిసిన వానలకు ఇప్పటికే వారానికి రెండు రోజులు తరగతి గదిలోని నీరు చేరడం విద్యార్థులు కూర్చునే స్థలం సైతం లేకపోవడంతో తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా తల్లిదండ్రులు మాట్లాడుతూ

## వర్షాకాలం వస్తే బిక్కుబిక్కుమంటున్న పాత కొత్తగూడెం ఎస్సీ కాలనీ ప్రజలు




వర్షాకాలం వచ్చినప్పుడు అధికారులు తూతూ మంత్రంగా హడావిడి చేస్తూ ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించి వర్షాకాలం తగ్గిన తర్వాత వారిని గాలికి వదిలేస్తున్నారని ఆయన విమర్శించారు. ప్రభుత్వాలు మారుతున్నాయి తప్ప పాత కొత్తగూడెం ఎస్సీ కాలనీ పక్క ఇల్లు సమస్య మారడం లేదని ఆయన అన్నారు. గత ఎమ్మెల్యే తన సొంత నిధులనుండి వారికి డబల్ బెడ్ రూమ్ నీళ్లు నిర్మించి ఇస్తానని మోసం చేశాడని ఆయన ఆరోపించారు. నలబై ఏళ్ల కిందట కట్టిన ఇల్లు శిథిలావస్థకు చేరి కనీసం ప్రజలు ఉండటానికి కూడా నివాసయోగ్యంగా ఆ ఇల్లు లేవని ప్రభుత్వాలు అధికారులు సర్వేలు చేస్తున్నారు తప్ప సమస్య పరిష్కరించడం లేదని ఆయన విమర్శించారు. పక్కా ఇల్లు నిర్మించి ఇవ్వడం ద్వారానే ఎస్సీ కాలనీ సమస్యకు శాశ్వత పరిష్కారం దొరుకుతుందని ఆయన సూచించారు. ప్రభుత్వం ఇస్తున్న ఇందిరమ్మ ఇల్లు మొదటి విడత పాతుపతులు ఎస్సీ కాలనీకి మంజూరు చేసి వారి ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. పక్క ఇల్లు నిర్మించే వరకు పోరాటం కొనసాగిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ జునుమాల నగేష్, టౌన్ కమిటి సభ్యులు ఆవుల శ్రీరాములు, నాగకృష్ణ, రాం చరణ్, శ్రావణ్, నరసింహారావు, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల పాఠశాలకు ఎన్.పి.నాయుడు విరాళం



పాల్వంచ, సూర్య (మేజర్న్యూస్) – మండలపరిధిలోని కాంట్రాక్టర్స్కాలనీ లోని దివ్యాంగుల (బుద్ధి మాంద్య) చిన్నారుల పాఠశాల హాస్టల్ నిర్మాణానికి, స్కూల్ నిర్వహణ కొరకు శాంతి వెల్ఫేర్ ఆర్గనైజేషన్ అగాపే స్కూల్ ప్రిన్సిపల్ ట్రిసోలేట్ పాల్వంచ స్వర్ణాంజలి జ్యుయాలరీ కళాంజలి జ్యుయాలరీ యజమాని ఎన్.పినాయుడు రూ.20000/- విరాళం అందజేశారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో కొంచాడ మల్లేశ్వరరావు, ముగిది శ్రీనివాసరావు, కొంచాడ కృష్ణ, కీర్తి సింహాచలం, తదితరులు పాల్గొన్నారు.

## లోతట్టు గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

కొత్తగూడెం కలెక్టరేట్,సూర్య (మేజర్ న్యూస్)-ఎగువ ప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షాల వల్ల భద్రాచలం వద్ద పెరుగుతున్న గోదావరి నీటి మట్టం శనివారం సాయంత్రం 4 గంటలకు 34.90 అడుగులకు చేరినట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. భద్రాచలం నుండి 5 లక్షల 89 వేల 743 క్యూసెక్కుల నీరు విడుదల అవుతున్నట్లు చెప్పారు. లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప ప్రజలు ఇళ్ల నుండి బయటికి రావొద్దని చెప్పారు. ఏదేని అత్యవసర సేవలకు 24 గంటలు పనిచేయు విధంగా ఏర్పాటు చేసిన కంట్రోల్ రూములకు ఫోన్ చేయాలని ప్రజలకు సూచించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం లో ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన చెప్పారు. భారీ వర్షాలు, గోదావరి వరద ప్రవాహాన్ని దృష్టిలో ఉంచుకొని అత్యవసర సేవలకు కొత్తగూడెం ఐడిఓసి కార్యాలయంలో కంట్రోల్ రూములు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కొత్తగూడెం కలెక్టరేట్ కంట్రోల్ రూం నెం. 08744-241950, వాట్సప్ నెంబరు 9392919743 కు మెసేజి కానీ వీడియో ద్వారా సమాచారం ఇవ్వాలని కలెక్టర్ ప్రజలకు సూచించారు.

## విద్యాసంస్థలలో ర్యాగింగ్ ను నిషేధించాలి

### జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి




కొత్తగూడెం క్రైం, సూర్య (మేజర్న్యూస్) – విద్యా సంస్థలలో ర్యాగింగ్ను నిరోధించేందుకు " యాంటీ ర్యాగింగ్ పర్యవేక్షణ కమిటీ"ని ఏర్పాటు చేయాలని న్యాయమూర్తి జి.భానుమతి అన్నారు. చుంచుపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం "విద్యాసంస్థలలో ర్యాగింగ్ నిషేధం" అనే అంశంపైన జరిగిన న్యాయ అవగాహన కార్యక్రమంలో న్యాయమూర్తి జి.భానుమతి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రతి కళాశాల ప్రాంగణం, నోటీస్ బోర్డులో ర్యాగింగ్ నిరోధక హెల్ప్ లైన్ నెంబర్, బోర్డును ఏర్పాటు చేయాలని తెలిపారు. కళాశాలకు నూతనంగా వచ్చే విద్యార్థుల పట్ల సీనియర్ విద్యార్థులు, కళాశాల యాజమాన్యం స్నేహభావంతో, వారిలో ఆత్మవిశ్వాసం ను నింపేలా మెలగాలని తెలిపారు. బహిరంగ ప్రదేశాలు,కళాశాల ప్రాంగణంలో ర్యాగింగ్ ను నిలువరించేందుకు పోలీసు వారు ప్రత్యేక నిఘా పెట్టాలని తెలిపారు. ర్యాగింగ్ భూతాన్ని తరిమికొట్టేందుకు సంబంధిత కళాశాల యాజమాన్యం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు. కళాశాల ప్రాంగణం, వసతి గృహాలలో సీసీ కెమెరాలుతో నిఘా ఏర్పాటు చేయాలని తెలిపారు. ర్యాగింగ్కు పాల్పడినట్లయితే కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో అత్యున్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ వి.పురుషోత్తంరావు, డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ పి.నిరంజన్రావు, కొత్తగూడెం షీ టీమ్ ఎస్ఐ పి.రమాదేవి, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కత్తి రమేష్, న్యాయవాది మెండు రాజమల్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## శిథిలావస్థలో వంతెన.. వాగు పొంగితే అవస్థలే..

టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- శిథిలావస్థలో వంతెన ఉండటంతో కురుస్తున్న వర్షాలకు వాగు పొంగి ప్రవహిస్తే గిరిజనుల అవస్థలు వర్ణనాతీతం. ఇది టేకులపల్లి మండలం పెట్రాంచెలక గ్రామ సమీపంలోని బ్రిడ్జి పరిస్థితి. గుండం వాగు పొంగితే రాకపోకలకు అంతరాయం ఏర్పడి రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడతాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా పాలకులు వాగుపై పెట్రంచెలక గ్రామా సమీపంలో హై లెవల్ వంతెన మంజూరు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఈసం శ్రీనివాస్, హనుమంతరావు, పెనక సూర్యనారాయణ, ప్రసాద్ రావు, ఈశం స్వామి, కుంజ లక్ష్మినారాయణ, కన్నయ్య, చింత నాగేశ్వర్ రావు, బుచ్చిరాములు అధికారులను, ప్రజాప్రతినిధులను కోరుతున్నారు.

## తరగతి గదిలో చేరిన వర్షపు నీరు

అధికారులకు ఏడాది నుండి చెబుతున్న పట్టించుకోవడంలేదని వాన వస్తే పాఠశాలలోకి నీరు రావడం సర్వసాధారణ విషయంగా మారిందన్నారు.వానాకాలంలో తమ పిల్లలకు పాఠశాలలో పాఠాలు వినే పరిస్థితి లేదని, ప్రత్యామ్నాయ పాఠశాల ఏర్పాటు చేయాలని లేకుంటే పాఠశాలలోకి నీరు రాకుండా చూడాలన్నారు.గత ఏడాది పాఠశాల మరమ్మత్తులు చేసిన నాటి నుండి ఇలా పాఠశాల లోకి నీరు వస్తుందని తల్లిదండ్రుల ఆరోపించారు. పంచాయతీరాజ్ శాఖ ఇంజనీర్ కు సరియైన అవగాహన లేక ఇలా పనులు చేయించాడని మంచిగా ఉన్న పాఠశాలను ఇలా చేశారని దీనిపై విచారణ చేస్తే వాస్తవాలు బయటకు వస్తాయని తల్లిదండ్రులు తెలిపారు. త్వరలో జిల్లా కలెక్టర్ ను కలిసి సదరు ఇంజనీర్ పై పాఠశాల పరిస్థితిపై ఫిర్యాదు చేస్తామన్నారు.



## అర్ధరాత్రి 108 వాహనంలో గర్భిణీ ప్రసవం

జూలూరుపాడు,సూర్య (మేజర్ న్యూస్)- మండలపరిధిలోని మొద్దులగూడెం గ్రామానికి చెందిన దొడ్డ మానస అనే నిండు గర్భిణీ స్త్రీ కి అర్ధరాత్రి పురిటినొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు ఆశ వర్కర్ విజయ కు సమాచారం అందించారు. మానస పరిస్థితి ని గమనించిన విజయ అత్యవసర వాహనం 108 కి ఫోన్ చేసి సమాచారమిచ్చారు. జూలూరుపాడు నుంచి 108 సిబ్బంది మొద్దులగూడెం వెళ్లి జూలూరుపాడు ప్రధాన ఆరోగ్య కేంద్రానికి మానస ను తరలిస్తుండగా మార్గం మధ్యలో నొప్పులు ఎక్కువయ్యాయి. పరిస్థితి విషమించండంతో 108 వాహనంలో ఆశ వర్కర్ విజయ సహాయంతో ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియర్ రవి పురుడు (డెలివరీ)పోయడంతో మానస పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చింది. తల్లి బిడ్డలు ఇద్దరు క్షేమంగా ఉన్నారు. సకాలంలో స్పందించి పురుడు పోసిన 108 సిబ్బంది ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియర్ రవి, ఆశ వర్కర్ విజయ,పైలెట్ తడికమల్ల శ్రీను కు మానస కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుతం తల్లి బిడ్డ జూలూరుపాడు ప్రభుత్వ ఆసుపత్రి వైద్య సిబ్బంది పర్యవేక్షణలో ఉన్నారు.ఆపత్కర పరిస్థితులలో 108 సిబ్బంది స్పందించిన తీరుకు ప్రజల నుంచి అభినందనలు వెల్లువెత్తాయి



# నష్ట నివారణకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోండి

-అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేస్తేనే మెరుగైన ఫలితాలు
- క్షేత్ర స్థాయిలో అధికారయంత్రాంగం పనిచేయాలి
-ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు
-వర్షాలు, వరదల పై అధికారులతో సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే





కొత్తగూడెం టౌన్,సూర్య(మేజర్ న్యూస్) – వర్షాలు, వరదలతో ఎలాంటి నష్టం వాటిల్లకుండా, ప్రజలు ఇబ్బందులకు గురికాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సూచించారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జిల్లా, నియోజకవర్గ స్థాయి, మండలస్థాయి వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో వర్షాలు, వరదల పై సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు. ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షాలకు వాగులు పొంగి అనేక గ్రామాలకు రాకపోకలు స్తంభించే పరిస్థితి ఏర్పడిందని యుద్ధప్రాతిపదికన పునరుద్ధరణ చర్యలు చేపట్టాలని సూచించారు. సీజనల్ వ్యాధులు ప్రభలే ప్రమాదం ఉన్నందున వైద్య ఆరోగ్య శాఖ అప్రమత్తంగా వ్యవహరించాలని, మున్సిపల్ శాఖా, పంచాయతిరాజ్ శాఖలు పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రభుత్వ వైద్యశాలల్లో కావాల్సిన మందులు అందుబాటులో ఉంచాలని, ఆస్పత్రుల్లో విద్యుత్తు, నీటి సరఫరా, పారిశుద్ధ్యం నిర్వహణపై నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేదిలేదన్నారు. రోడ్ల వెంట నీరు నిల్వకుండా సంబంధిత శాఖలు చర్యలు తీసుకోవాలన్నారు. విద్యుత్ స్తంబాలు, వైర్లు నేల కూలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, శిథిలావస్థకు చేరిన స్తంభాల స్థానాల్లో కొత్త స్తంబాలు ఏర్పాటు చేయాలనీ, ప్రమాదాలు చోటుచేసుకోకుండా తక్షణమే చెట్లను తొలగించాలన్నారు. వర్షాలకారణంగా నిర్వాసితులుగా మారిన కుటుంబాలు తదాచుకునేందుకు అన్ని సౌకర్యాలతో కూడిన పునరావాస కేంద్రాలను సిద్ధం చేయాలని కోరారు. విద్యార్థులు రోగాలపాలుకాకుండా ప్రభుత్వ విద్యాసంస్థల ప్రాంగణాల్లో పారిశుద్ధ్యం మెరుగుపర్చాలని, మరుగుదొడ్లు, స్వచ్ఛమైన త్రాగునీరు ఏర్పాటు చేయాలని, పిల్లల తల్లిదండులతో సమావేశాలు నిర్వహిచి పరిశుభ్రతపై అవగాహనా కల్పించాలని పేర్కొన్నారు. రోడ్లు, డ్రైనేజీలు, కల్వర్టులకు సంబంధించి జరుగుతున్న పనులను వెంగవంతగా పూర్తిచేసి అందుబాటులోకి తేవాలన్నారు. ప్రస్తుత పరిస్థితిలో ఆత్వవసరంగా కావాల్సిన నిధులకు సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేసి సంబంధిత ఉన్నతాధికారులకు అందించాలని, నిధుల మంజూరుకు కృషిచేస్తానని చెప్పారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తేనే మెరుగైన ఫలితాలు లభిస్తాయని, సమస్యలను అధిగమించగలుగుతాయన్నారు. అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి ప్రజలకు భరోసా కల్పించాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో కొత్తగూడెం ఆర్డీవో మధు, డిఎస్పీ రెహమాన్, జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి భాస్కర్ నాయక్, పి ఆర్ ఈ ఈ ఎస్ శ్రీనివాస్, డీఈవో వెంకటేశ్వర చారి, విద్యుత్శాఖ డిఈ నందయ్య, మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడివోలు, తహసీల్దార్లు, సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య..

అన్నపురెడ్డిపల్లి, సూర్య(మేజర్న్యూస్)– ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఉండేటి ఆనంద్ కుమార్ పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని ఎర్రగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో ప్రధానోపాధ్యాయుడు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లోని ఉన్నత విలువలతో కూడిన నాణ్యమైన విద్య అందిస్తున్నామని, విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న వసతులను వివరించారు. తల్లిదండ్రులు విద్యార్థులను క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యేలా చూడాలన్నారు. అనంతరం ఎర్రగుంట గ్రామంలో ఉన్న బ్యాంక్ ఆఫ్ బరోడా బ్యాంక్ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని మేనేజర్ రాకేష్, సిబ్బంది, పదో తరగతి విద్యార్థిని విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్, జామెంట్రీ బాక్సులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శంకర్ మహదేవన్, సునంద రెడ్డి, బాబురావు, బాలు, మోతిలాల్, శాంతకుమారి, రాజ్యలక్ష్మి, ప్రమీలారాణి, వసంత, సుశీల, జయరాం, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు, పాల్గొన్నారు.




## పారుశుద్ధ్య కార్మికులను బదిలీ చేయవద్దు

- కలెక్టర్ కు వినతిపత్రం అందజేసిన మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య.



ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)–కరోనా కష్టకాలంలో ఇల్లందు మున్సిపల్ కార్మికులు ఫ్రంట్ వారియర్స్ గా పనిచేశారని ఇల్లందు బెస్ట్ మున్సిపాలిటీగా దేశంలో రాష్ట్రంలో అవార్డును తీసుకొచ్చిన పారిశుద్ధ్య కార్మికులను బదిలీ చేయవద్దని మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య కోరారు.రాష్ట్రంలో ఎక్కడ ఏ మున్సిపాలిటీ బదిలీ చేయలేదని మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య, యూనియన్ జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలిలు శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ని కలిసి సమస్యను వివరిస్తూ వినతిపత్రం అందజేసారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇల్లందు మున్సిపల్ పారిశుద్ధ కార్మికులను కొత్తగూడెం బదిలీ చేశారని వారిని బదిలీ చేయవద్దని వారి సేవలను ఇల్లందులోనే కొనసాగించాలన్నారు. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న కరోనా విపత్తు కాలంలో ప్రాణాలకు తెగించి పట్టణ పరిశుభ్రత విషయంలో పాశుద్ధ్య కార్మికుల సేవలను చూసి ప్రభుత్వం ఫ్రంట్ వారియర్స్గా గుర్తించి పారితోషికం ఇచ్చారని గుర్తు చేశారు.రాష్ట్రంలో ఎక్కడ పారిశుద్ధ్య విభాగంలో పనిచేస్తున్న కార్మికులను బదిలీ చేయని సందర్భంలో ఇక్కడ బదిలీ చేయడం విడ్డూరంగా ఉందన్నారు. కలెక్టర్ పరిశీలన చేస్తామని హామీ ఇచ్చారని వారు తెలిపారు. కలెక్టర్ నిర్ణయం అనంతరం పారిశుద్ధ కార్మికుల ఎడ యూనియన్ తగు నిర్ణయం తీసుకుంటుందని వారు పేర్కొన్నారు. వినతి పత్రం అందజేసే వారిలో జవాన్ అంజద్,పిహెచ్ వర్కర్లు లక్ష్మణ్, విక్రమ్,రాణి, రమణ, దుర్గా,యశోద, బాలరాజు, సిద్దంకి ఎంకన్న తదితరులు ఉన్నారు.

## కల్యాణ లక్ష్మి చెక్కును పంపిణీ చేసిన కౌన్సిలర్ స్వప్న



ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ శాసనసభ్యులు కోరం కనకయ్య, మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావుల ఆధ్వర్యంలో జరగగా స్థానిక మున్సిపాలిటీ 19 వ వార్డు కౌన్సిలర్ పత్తి స్వప్న తన వార్డులోని రెడ్లదేవి మౌనికకు కళ్యాణ లక్ష్మి చెక్కును పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి చంద్రబాను, తాసిల్దార్ కోట రవికుమార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ పద్మ ఉన్నారు.

## బడి బాట ను ప్రారంభించిన కౌన్సిలర్ మొగిలి లక్ష్మి




ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–స్థానిక స్టేషన్ బస్తి 20వ వార్డ్ అంగన్వాడీ స్కూల్ నందు జరిగిన బడిబాట కార్యక్రమాన్ని అవార్డు కౌన్సిలర్ మొగిలి లక్ష్మి ప్రారంభించారు.ఈ సందర్భంగా పిల్లలతో అక్షరాభ్యాసం,అన్న ప్రాసన నిర్వహించారు. మాతా శిశు రక్షణే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముందుకెళుతుందని గర్భిణీ స్త్రీలు,చంటి పిల్లల తల్లులు, చిన్నారులు అంగన్వాడీ కేంద్రాలలో లభించే పోషకాహారలు అందుకుని ఆరోగ్యవంతంగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ ఉమా దేవి,ఆర్.పి సూర్య నాగ,సుజాత తదితరులు పాల్గొన్నారు.

## వార్డుల్లో పర్యటించిన చైర్మన్ దమ్మలపాటి, కమిషనర్ యాదగిరి

ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు కమిషనర్ యాదగిరి శనివారం 2,15,18 వార్డుల్లో పర్యటించారు. ఈ సందర్భంగా గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల మూలంగా దెబ్బతిన్న రోడ్లను, నీరు నిలవఉన్న ప్రదేశాలను పరిశీలించారు. గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలమూలంగా ఇల్లందు పట్టణ ప్రజలు ఎక్కడ ఇబ్బంది పడుతున్నారో తెలుసుకొని ఆయా వార్డులలో విస్తృతంగా పర్యటించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలో వర్షపు నీళ్లు వల్ల ఎక్కడ ఏ సమస్య వచ్చినా అధికారులకి తెలియజేయవలని అన్నారు. మా దృష్టికి వచ్చే సమస్యలు వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు కటకం పద్మావతి, పాబోలు స్వాతి, చీమల సుజాత, సయ్యద్ ఆజం, మున్సిపల్ మేనేజర్ అంకు షావలి, టిపిఎస్ సతీష్, సానిటరీ ఇన్స్పెక్టర్ రాధాకృష్ణ, ఆయా వార్డు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో ఈశ్వరమ్మ కుటుంబానికి బియ్యం సహాయం



బూర్గంపాడు, సూర్య (మేజర్‌న్యూస్)– మండల కేంద్రమైన బూర్గంపాడులో గల అంబేద్కర్ కాలనీ చెందిన ఇనపనూరి ఈశ్వరమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. ఆ కుటుంబానికి అంబేద్క ర్ కాలనీకి చెందిన ఏబీఆర్ యూత్ ఆధ్వర్యంలో శని వారం 50 కేజీల బియ్యాన్ని, ఆర్థిక సహాయాన్ని ఆమె భర్త ముత్యం, కుమారుడు వెంకటేశ్వర్లులకు అందజేశారు. ఈ సందర్భంగా ఏబీఆర్ యూత్ నిర్వాహకులు మాట్లాడుతూ కాలనీలో ఎవరు చనిపోయిన యూత్ ఆధ్వర్యంలో బియ్యంతో పాటు ఆర్థిక సహాయాన్ని అందజేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏబీఆర్ యూత్‌కు చెందిన తోకల రవి ప్రసాద్, కేసుపాక రామకృష్ణ, కనకం రాజేష్, కేసుపాక వెంకటేశ్వర్లు( మమ్మీ), ఇసంపల్లి వెంకటేశ్వర్లు, నంది పాటి వెంకటేశ్వర్లు, కేసుపాక మల్లేశ్వరరావు, తోకల మోహన్ రావు, కేసుపాక రఘురామ్, అలవాల దుర్గా ప్రసాద్, కేసుపాక రాజేష్,గోడ్ల వెంకటేశ్వర్లు, తోకల లక్ష్మణ్, కేసుపాక వంశీ,ఇసంపల్లి విక్రమ్, గండికోట వసంత్ తదితరులు పాల్గొన్నారు.

## అధిక వర్షాలపై ముందస్తు చర్యలు..



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్‌న్యూస్)– అధిక వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ఉన్నతాధికారుల ఆదేశానుసారం మండలంలో ముందస్తు చర్యలు చేపట్టారు. మండలంలో గత వారం రోజుల నుండి అధికంగా వర్షాలు కురుస్తుండటంతో ఎంపీడీవో కావూరి మహాలక్ష్మి పలు గ్రామాలను సందర్శించి రోడ్డు లెవెల్ బ్రిడ్జిలు, చెరువులను పరిశీలించారు. ఉన్నతాధికారుల ఆదేశానుసారం పంచాయతీ సిబ్బందితో చెరువులకు గండిపడే ప్రదేశాలను పూడ్చేందుకు ఇసుక బస్తాలను సిద్ధం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధిక వర్షాలు కురుస్తుండటంతో మండల ప్రజల అప్రమత్తంగా ఉండాలని, వర్షాలు తగ్గేవరకు ప్రయాణాలను వాయిదా వేసుకోవాలని, వాహనదారులు రోడ్ లెవెల్ బ్రిడ్జిలపై నీరు ప్రవహిస్తున్నప్పుడు బ్రిడ్జిలు దాటవద్దని సూచించారు. ఆమె వెంట పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది తదితరులు అన్నారు.

## నిండు కుండలను తలపిస్తున్న చెరువులు

**–వరద ప్రవాహంతొ పొంగి పొరలుతున్న వాగులు,చెప్టాలు**

జూలూరుపాడు, సూర్య (మేజర్ న్యూస్)– ఎడతెరిపి లేకుండా వర్షాలతో మండలం లోని చెరువులు నిండు కుండలను తలపిస్తున్నాయి. వరద ప్రవాహంతొ వాగులు, చెప్టా, వంతెనలపై నీరు ఉధృతంగా ప్రవహిస్తోంది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా చెరువులు మత్తడి తొక్కుతున్నాయి. అన్నారుపాడు, గుల్లరేవు గ్రామాల మధ్య అలుగువాగు,పెద్దవాగు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో రాకపోకలు నిలిచిపోయాయి. వరద ప్రవాహం ఎక్కువగా ఉండడంతో ప్రమాదాలు సంభవించకుండా ముందస్తు చర్యగా వాగుల వద్ద వాహనాలు అడ్డుపెట్టి అధికారుల రాకపోకలు స్తంభిపచేసారు. వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్న సమయంలో వాటిని దాటే ప్రయత్నం చేయవద్దనీ, చెరువులు, వాగుల్లో చేపల వేటకు వెళ్ళ వద్దని అధికారులు హెచ్చరించారు.



## శిధిలావస్థలో ఉన్న పాఠశాల భవనాన్ని సందర్శించిన అధికారులు

**–నూతన పాఠశాల భవనాన్ని ప్రారంభించాలని తల్లితండ్రుల వినతి**





జూలూరుపాడు, సూర్య (మేజర్ న్యూస్ )– మండల కేంద్రం లోని పెండ్యాల భాగ్యమా మెమోరియల్ ప్రాథమిక పాఠశాలలో శనివారం విద్యార్థుల తల్లితండ్రులతొ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బానోతు నేతాజీ సమావేశం అయ్యారు. సమావేశంలో భద్రాద్రి జిల్లా విద్యాశాఖ కార్యాలయ కమ్యూనిటీ మొబలైజేషన్ అధికారి సైదులు,టెక్నికల్ కోఆర్డినేటర్ సతీష్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో విద్యార్థుల ప్రగతి, బడిబాట కార్యక్రమంలొ పాఠశాలలొ పిల్లల చేరికలపై అధికారులు చర్చించారు. పాఠశాల లొ ఉపాధ్యాయుల విద్యా భోధన, విద్యార్థుల అభ్యాసన తీరును పరిశీలించారు. అనంతరం పాఠశాలకు సంబందించిన నిధుల వివరాలు, ఖర్చులపై ఆరా తీసారు. మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా నిర్మించిన నూతన పాఠశాలను సందర్శించారు. శిథిలావస్థలో ఉన్న పాత పాఠశాల భవన స్థితిని పరిశీలించారు. విద్యార్థుల తల్లిదండ్రులు శిథిలావస్థలో ఉన్న పాఠశాల భవనాన్ని తొలగించాలని అధికారులకు తెలిపారు. తరగతుల నిర్వహణ నూతన పాఠశాల భవనంలోకి మార్చాలని కోరారు. అధికారులు మాట్లాడుతూ జిల్లా విద్యాశాఖ శిదిలావస్థలో ఉన్న పాఠశాల భవనాన్ని కూల్చేందుకు అనుమతి ఇచ్చిందని తెలిపారు. మన ఊరు మనబడి ద్వారా నూతన భవనం 80శాతం పనులు పూర్తి అయినందున త్వరలో మిగిలిన పనులను పూర్తి చేసి విద్యాశాఖ కు అందచేసిన అనంతరం నూతన పాఠశాల భవనంలో తరగతుల నిర్వహణ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సీతారాములు, విజయలక్ష్మి, ఉపేందర్, మహేష్, విద్యార్థుల తల్లిదండ్రులు వేల్పుల నరసింహారావు, మోదుగు రామకృష్ణ, పోతురాజు నాగరాజు, శ్రీను, తప్పెట్ల రవి, కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ వసతి గృహాల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**–ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్కే షాహిద్**

గుండాల, సూర్య (మేజర్ న్యూస్) – సంక్షేమ వసతి గృహాలలో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ కే షాహిద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం గుండాల మండల కేంద్రంలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వివిధ ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలను సందర్శించి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకొని విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో విద్యా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్నటువంటి ప్రభుత్వాలకు వ్యతిరేకంగా విద్య హక్కులను సాధించుకునే విధంగా విద్యార్థులు పోరాడాలని పిలుపునిచ్చారు. పేద విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు గత పాలకుల నిర్లక్ష్యంతో సమస్యల వసతి గృహాలుగా మారాయన్నారు. కొత్త ప్రభుత్వం సంక్షేమ వసతి గృహాలపై దృష్టి సారించి విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ గుండాల మండల కార్యదర్శి గంగాధరి వినయ్, పల్లెర్ల రవివర్మ, ఎస్.కె నాసిర్, ఎస్కే సోహెల్ ,మొక్క సిద్దు తదితరులు పాల్గొన్నారు.




## రెండో విడత ఐటిఐ ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరణ



బూర్గంపాడు సూర్య (మేజర్‌న్యూస్ ) –విద్యా సంవత్సరమునకు 2024–25 గాను ప్రభుత్వ, ప్రైవేటు ఐటిఐ లలో ప్రవేశాల కొరకు, రెండవ విడత ఆన్లైన్ దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రభుత్వ ఆశ్రమ పారిశ్రామిక శిక్షణ సంస్థ, కృష్ణసాగర్ ప్రిన్సిపాల్ లక్ష్మణ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు వెబ్సైట్ లో ధ్రువీకరణ పత్రాలు అప్లోడ్ చేసుకోని, పదవ తరగతి పాస్‌అయి, 2024 నాటికి 14 సంవత్సరాల నిండిన వారై ఉండాలని తెలిపారు. ఈ నెల 21 వరకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు సమర్పించాలని ఆయన తెలిపారు.

## ఎస్పీ కార్యాలయంలో ప్రతి సోమవారం గ్రీవెన్స్ డే




కొత్తగూడెం క్రైమ్,సూర్య (మేజర్ న్యూస్) – జిల్లా ఎస్పీ కార్యాలయంలో ప్రతి సోమవారం ఉదయం 11 గంటల నుండి ప్రజలు తమ సమస్యలను తెలుపుకునేందుకు వీలుగా గీవెన్స్ డే ను ఏర్పాటు చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు శనివారం ఒక ప్రకటనలో వెల్లడించారు. కావున ప్రజలు తమ సమస్యలను జిల్లా ఎస్పీకి నేరుగా తెలుపుకోవడానికి ప్రతి సోమవారం ఉదయం 11 గంటల నుండి ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ అందుబాటులో ఉండనున్నారు.

## వైభవోపేతంగా బాలాజీ కల్యాణం..

అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్‌న్యూస్)– మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన వైష్ణవాలయం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో శనివారం స్వామివారి కళ్యాణం వైభోపేతంగా జరిగింది. ఈ సందర్భంగా ఉదయం నుంచి స్వామివారికి సుప్రభాత సేవ, అభిషేకం, పుష్పర్చిన, అష్టోత్తరం, గోత్రనామర్చిన కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ మేనేజర్ పాకల వెంకటరమణ పర్యవేక్షణలో ఆలయ ప్రధాన అర్చకులు ప్రతాపురం ప్రసాదాచార్యులు శ్రీదేవి భూదేవితో వేంకటేశ్వర స్వామి కల్యాణాన్ని సంప్రదాయ రీతిలో మంగళ వాయిద్యాలు, వేదమంత్రాలతో జరిపించారు. స్వామివారి కల్యాణం తిలకించేందుకు చుట్టుపక్కల గ్రామాల భక్తులు విచ్చేసి, కలియుగ దైవాన్ని దర్శించుకొని తీర్థప్రసాదాలను స్వీకరించారు.




# రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం ప్రారంభోత్సవం

## పాల్గొన్న సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి



**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్ :** రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం పథకం ప్రారంభోత్సవంలో సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ పాల్గొన్నారు. సివిల్స్ సాదించాలనుకుంటున్న తెలంగాణ యువతకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భరోసా కల్పించారు. సివిల్స్ ప్రిపరేషన్ లో యువతకు ఆర్థిక ఇబ్బందులతో ఆటంకం కలకకూడదన్న సదుద్దేశంతో రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ్ హస్తం పథకాన్ని హైదరాబాదులోని మహాత్మా జ్యోతిరావు పూలే ప్రజాభవన్ లో సింగరేణి సంస్థ యాజమాన్యంతో రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాగమయి దయానంద్ మంత్రులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలు, యువత హర్షం వ్యక్తం చేశారు.

# ధరణి సంబంధిత సమస్యల పరిష్కారం కోసం ధరణి సహాయ కేంద్రంను సద్వినియోగం చేసుకోవాలి : జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**ఖమ్మం (సూర్య బ్యూరో):** జిల్లాలోని రైతులకు ఇబ్బంది లేకుండా ధరణి సంబంధిత సమస్యల పరిష్కారం కోసం ధరణి సహాయ కేంద్రంను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన ధరణి సహాయ కేంద్రమును శనివారం కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఫిర్యాదు దరఖాస్తు నమోదు పుస్తకాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వారం ప్రజావాణిలో భూ వివాదాలకు సంబంధించి, ధరణి సంబంధిత సమస్యల పైనే ఎక్కువ మంది బాధితులు వస్తుండడంతో వాటిని పరిష్కారించేందుకు ప్రత్యేక దృష్టి పెట్టామని అన్నారు. కలెక్టరేట్ లో ప్రత్యేక హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి ధరణిలో తమ సమస్యలకు సంబంధించి రైతులు దరఖాస్తు చేసుకునే సమయంలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా సహాయ కేంద్రం లో సమాచారం అందిస్తామని తెలిపారు. రైతు సమస్య ను తెలుసుకొని, దానికి ఏఏ పద్దతిలో అప్లై చేయాలి, ఏయే ఆధారాలను అందించాలనే విషయాన్ని సిబ్బంది వివరిస్తారు. అలాగే అప్లికేషన్ రిజెక్ట్ కాకుండా రైతులు ప్రతి చిన్న పనికి పదే పదే అధికారుల చుట్టూ తిరగకుండా ఈ విధానాన్ని అమలుచేస్తున్నామని చెప్పారు. మీ సేవా కేంద్రాల ద్వారా రైతులు సరైన నమూనా లో దరఖాస్తు చేసుకోకపోవడం, దరఖాస్తుకు సంబంధించి సరైన ఆధారాలను చూపించక పోవడం వలన అధికారులు పరిశీలన సమయంలో వాటిని తిర్కరిస్తున్నారని దీంతో రైతులు మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సి వస్తోందని, అందుకోసం దరఖాస్తు చేసే సమయంలోనే రైతులను సహాయం అందించేందుకు హెల్ప్ డెస్క్ లు ఉపయోగ పడుతాయని వివరించారు. ధరణి సహాయ కేంద్రంలో రైతులకు అందుబాటులో ఉండేలా కంప్యూటర్ ఆపరేటర్ ను నియమించామని, అప్లై చేసుకునే విధానంతో పాటు, దరఖాస్తు చేసుకున్న తర్వాత అప్లికేషన్ల స్థితిగతులను ను కూడా తెలుసుకోవచ్చుని అన్నారు ఒకవేళ అప్లికేషన్ రిజెక్ట్ అయితే, ఎందుకు రిజెక్ట్ అయిందనే కారణం కూడా సిబ్బంది చెప్పుతారని కలెక్టర్ తెలిపారు.




# మాట ఇచ్చాం... పంట రుణం తీరుస్తున్నాం : డా. మట్ట దయానంద్







## ప్రజల నమ్మకమే కాంగ్రెస్ పార్టీకి విజయం

## రూ.1.46కోట్లు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

## విభేదాలు పక్కన పెట్టి పనిచేయండి

## కాంగ్రెస్ నేత డాక్టర్ మట్టా దయానంద్

**సత్తుపల్లి/పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ :** నాడు మాట ఇచ్చాం... రైతుల పంట రుణం తీర్చుతున్నాం. మాట ప్రకారం ప్రతి రైతుకు పంట రుణమాఫీ జరుగుతుందని ప్రజల నమ్మకమే కాంగ్రెస్ పార్టీకి అండ అని జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ అన్నారు. సత్తుపల్లి నియోజకవర్గంలోని 393 మంది లబ్ధిదారులకు రూ. 1.46 కోట్లు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మట్ట దయానంద్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో నిధుల కొరత ఉన్నా పంట రుణమాఫీకి ధైర్యంగా ఏకకాలంలో 31 వేల కోట్లు రేవంత్ రెడ్డి విడుదల చేయడం జరిగిందని అన్నారు. మూడు విడతల్లో ఆగస్టు 15 లోపల రైతులకు రూ.2 లక్షలు పంట రుణమాఫీ జరిగి తీరుతుందని ఎటువంటి అమల అనుమానం లేదని అన్నారు. ప్రతి 15 రోజులకు ఒకసారి గ్రామాల్లోని రైతు వేదికలలో రైతులతో సమావేశమై ప్రభుత్వ పథకాలు, సాంకేతిక వ్యవసాయంపై అవగాహన కల్పించాలని అన్నారు. రైతే దేశానికి వెన్నుముకని రైతుల సమస్యలు ప్రతిదీ పరిష్కరించాలని అన్నారు. లంక సాగర్ కుడి కాలువ మరమ్మత్తులకు ఎమ్మెల్యే జీతం నుంచి ఖర్చు చేయడం జరిగిందని గుర్తు చేశారు. మరుగున పడిన సీఎంఆర్ఎఫ్ అప్లికేషన్లు ఎమ్మెల్యే రాగమయి చొరవతో వెతికి వెలికి తీసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి తీసుకెళ్లి మంజూరు చేయించారని తెలిపారు. ప్రతి నాయకుడు, కార్యకర్త ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. మంత్రులు భట్టి, తుమ్మల, పొంగులేటి సహకారంతో ప్రతి ప్రభుత్వ పథకాన్ని ప్రజలకు అందిస్తామని అన్నారు. రాబోవు స్థానిక ఎన్నికల్లో చిన్నచిన్న విభేదాలను పక్కనపెట్టి కలిసికట్టుగా పనిచేసి కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి,వేంసూరు, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో ఆస్తి,ప్రాణ నష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



ఖమ్మం, (సూర్య బ్యూరో): భారీ వర్షాల నేపథ్యంలో ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శనివారం టెలీ కాన్ఫరెన్స్ ద్వారా రెవిన్యూ, మునిసిపల్, పంచాయతీ రాజ్, ఇర్రిగేషన్ అధికారులకు చేపట్టాల్సిన చర్యలపై కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. డ్రెయిన్స్ లలో నీటి ప్రవాహానికి అడ్డంకులు కలగకుండా ప్రతి డ్రెయిన్ నుండి వర్షపు నీరు ఆటంకం లేకుండా ప్రవహించేలా చూడాలన్నారు. జిల్లాలోని నీటి వనరుల నిరంతర పర్యవేక్షణ చేయాలన్నారు. రిజర్వాయర్, చెరువుల నీటి నిల్వలు ఎప్పటికప్పుడు పరిశీలించాలని ఆయన తెలిపారు. పొంగుతున్న వాగులు, నిండివున్న చెరువుల వల్ల ఎలాంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకువాలన్నారు. నీటి ప్రవాహం ఉన్న వంతెనలు, కల్వర్టుల వద్ద రాకపోకలు నిలిపి, బారికేడ్లు, సైన్ బోర్డులు ఏర్పాటుచేయాలని, బాధ్యత గల అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. కూలిపోయే ఇళ్లలో నివసిస్తున్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలకు పాఠశాల, గ్రామ పంచాయతీ, ప్రభుత్వ భవనాలను గుర్తించి పునరావాస కేంద్రాల ఏర్పాటు చేయాలన్నారు. పునరావాస కేంద్రాల వద్ద వైద్య శిబిరాల ఏర్పాటు చేయాలన్నారు. విద్యుత్ వైర్లు తెగిపోతే వెంటనే మరమ్మత్తులు చేయాలని, వ్రేలాడే విద్యుత్ తీగలు, ఇండ్ల పై నుండి వెళ్లే తీగలు, రక్షణ లేని ట్రాన్స్ఫార్మర్ల పట్ల అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, విద్యుత్ షాక్ లతో ఎలాంటి ప్రాణనష్టం వాటిల్లకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు. పారిశుద్ధ్యం పై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, నీరు నిల్వలు ఉండకుండా, చెత్త నిల్వలు లేకుండా చూడాలన్నారు. రెవిన్యూ, పోలీస్, పంచాయతీ రాజ్, విద్యుత్, మునిసిపల్, ఇర్రిగేషన్ తదితర శాఖల అధికారులు క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉండాలని, సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ టెలీ కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, ఇర్రిగేషన్ సిఇ విద్యాసాగర్, విద్యుత్ ఎస్ఇ సురేందర్, ఆర్డీవోలు, ఎంపిడిఓ లు, తహశీల్దార్లు, మునిసిపల్ కమిషనర్లు, అధికారులు పాల్గొన్నారు.

# మృతిచెందినఆర్మీ జవాన్‌పై అద్భుతమైన పాట

## కంటతడి పెట్టించిన సింగర్ నాగేంద్రబాబు

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్ :** సింగరేణి(కారేపల్లి జూలై 20) మండలంలోని భాగ్యనగర్ తండలో జ్వరంతో మృతి చెందిన బిఎస్ఎఫ్ ఆర్మీ జవాన్ తేజావత్ బాలాజీ అంత్యక్రియలో పాల్గొన గుంపెల్ల గూడెం వాసి తెలంగాణ ఉద్యమకారుడు , సింగర్ నాగేంద్రబాబు ఎక్కడున్నావో బాలాజీ అన్న అంటూ అద్భుతమైన పాటతో ప్రతి ఒక్కరి హృదయాలను కదిలిస్తూ కంటతడి పెట్టించే విధంగా తను కష్టపడి సంపాదించుకున్న ఉద్యోగం పై తనకు ఉన్న మమకారాన్ని చూపిస్తూ అలాగే కుటుంబ సభ్యులపై తనకున్న ప్రేమను చాటుతూ తిరిగిరాని లోకాలకు వెళుతూ గ్రామం బయట ఇల్లు కట్టుకున్నవా అని ఒక్కొక్క అక్షరాన్ని పాట రూపంలో పాడుతా ఉంటే మహిళలు ,నాయకులు, ప్రజాప్రతినిధులు , సైనికులు ప్రతి



ఒక్కరు బాధాతప్త హృదయాలతో కంటతడి పెట్టారు.అంత అద్భుతమైన పాట పాడి ప్రతి ఒక్కరిని హృదయాన్ని గెలిచిన సింగర్ నాగేంద్రబాబును శాసనసభ్యులుమలోత్ రాందాస్ నాయక్ అభినందించారు.

## అలుగు ప్రవహిస్తున్న లంక సాగర్ ప్రాజెక్ట్ పరిశీలించిన కాంగ్రెస్ నేత దయానంద్

### మండలంలో విస్తారంగా వర్షాలు

### పలు గ్రామాలకు రాకపోకలకు అంతరాయం



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ :** పెనుబల్లి మండలంలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. గత రెండు రోజులుగా భారీ వర్షాలు కురవడంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. ప్రవేట్ విద్యాసంస్థలకు సెలవు ప్రకటించారు. వాగులు వంకలు పొంగి పొర్లుతున్నాయి. చెరువులు నిండు కుండలను తలపిస్తూ జలకళను సంతరించుకున్నాయి. లంక సాగర్ జలాశయంలో వరద పోటెత్తి 16 అడుగుల సామర్థ్యాలను మించి నీరు చేరడంతో 6 అంగుళాల పైన అలుగు పారుతుంది. లంక సాగర్ ప్రాజెక్టు దిగువ ప్రాంతాలు జలమయమయ్యాయి. జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ లంక సాగర్ ప్రాజెక్టు చేరుకొని పరిస్థితిని పరిశీలించి ఐబీ అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. ఉధృతంగా వాగులు ప్రవహించడంతో పెనుపల్లి గంగదేవి పాడు, టేకురుపల్లి కుప్పనగుంట్ల మార్గాలలోని రోడ్డుపై మీరు ప్రవహించడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. వియం బంజర ఎస్ ఐ కే. వెంకటేష్ నేతృత్వంలో పోలీసులు పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నారు. తాళ్లపెంట, లింగగూడెం, పెనుబల్లి, లంకపల్లి, సూరయ్య బంజర్, కారాయి గూడెం గ్రామాలలోని లిఫ్ట్, ట్రాన్స్ఫార్మర్లను పరిశీలించి తగు ముందస్తు జాగ్రత్తలు చేపట్టారు. గంగాదేవి పాడు, పెనుబల్లి రోడ్డు మార్గంలో వాగు రోడ్డుపై ప్రవహించడంతో వాహనదారులను అప్రమత్తం చేసి పోలీసు సిబ్బందితో నిఘా ఏర్పాటు చేశారు. విద్యుత్ స్తంభాలు, విద్యుత్ పరికరాలతో జాగ్రత్తలు పాటించాలని చిన్నపిల్లల విషయంలో మరింత జాగ్రత్తలు అవసరమని అధికారులు హెచ్చరిస్తున్నారు.

## లంకపల్లి సెక్టార్‌లో అమ్మ మాట బడిబాట




**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పెనుబల్లి మండలంలో లంకపల్లి సర్కిల్ ఏరుగట్ల గ్రామంలో అంగన్వాడీ టీచర్లు అమ్మ మాట బడిబాట కార్యక్రమం నిర్వహించారు. అంగన్వాడీ టీచర్లు, అంగన్వాడీ వర్కర్లు, బాలికలతో ర్యాలీ నిర్వహించారు. తల్లిదండ్రులు, గ్రామస్తులు, అంగన్వాడీ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. రెండున్నర సంవత్సరం చిన్నారులను గుర్తించి వారి ఇళ్లకు వెళ్లి అంగనవాడి విద్య ప్రాముఖ్యతను తల్లిదండ్రులకు తెలిపారు. ఉచిత పాఠశాల విద్య, మంచి అలవాట్లు, అంగనవాడి విద్య కార్యకలాపాల ప్రాముఖ్యతను అంగనవాడి టీచర్లు వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు, ఆయాలు, ఇతర సిబ్బంది, తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అత్యవసర సమయాలలో తప్ప బయటికి రాకూడదు

### ఎటువంటి అత్యవసర సమయంలోనైనా డయల్ 100 లేదా స్థానిక పోలీసులను సంప్రదించాలి

### లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### మధిర టౌన్ ఎస్ఐ సంధ్య



**మధిర,సూర్య మేజర్ న్యూస్:** భారీగా కురుస్తున్న వర్షం నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సూచన మేరకు ప్రజలకు ఎటువంటి ప్రమాదం తలెత్తకుండా పోలీసు యంత్రాంగం, పోలీసు అధికారులు ఎల్లవేళలా అప్రమత్తతతో విధులను నిర్వర్తిస్తున్నారని శనివారం స్థానిక శివాలయం వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న వైరా నదిని సందర్శించడానికి వెళ్లిన టౌన్ ఎస్ఐ సంధ్య అన్నారు. ఈ సందర్భంగా ఎస్సై సంధ్య మాట్లాడుతూ ప్రజలు అత్యవసర సమయాలలో తప్ప బయటకి రాకూడదని సూచించారు. ఎటువంటి సమస్యలు ఉన్న అత్యవసర సమయంలో డయల్ 100 కు , 24 గంటలు అత్యవసర సమయంలో స్పందించేందుకు సిబ్బంది అందుబాటులో ఉంటారని భరోసా ఇచ్చారు. ప్రజలు సకాలంలో స్థానిక పోలీస్ స్టేషన్ కి సమాచారం అందించాలి, ప్రాణనష్టం, ఆస్తి నష్టం జరగకుండా కాపాడతారని తెలిపారు. భారీ వర్షాలు పడి వరదలు సంభవించినప్పుడు కల్వర్ట్లు, లో బ్రిడ్జిలను, గమనిస్తూ ఉండాలని బ్రిడ్జిలపై నుండి నీరు ప్రవహించే సమయాలలో ప్రజలు వాటిని దాటకుండా ఉండాలి,జలాశయాలు, చెరువులు, వాగుల వద్ద మత్స్యకారులు, ప్రజలు చేపల వేటకు వెళ్లకుండా ఉండాలని. వర్షం భారీగా ఉన్నప్పుడు పొలాలలో రైతులు విద్యుత్ మోటార్ల వద్ద జాగ్రత్తలు వహించాలని, విద్యుత్ స్తంభాలను గాని, వైర్లను కానీ చేతులతో తాకకుండా ఉండాలని సూచించారు. చెట్ల కింద, పాడైన పాత భవనాల కింద, శిథిలావస్థలో ఉన్న భవనాల పక్కన ఉండరాదన్నారు. ముఖ్యంగా విద్యార్థులు, పిల్లలు పాత భవనాలలో ఉండకుండా చూడాలని తెలిపారు. వాహనదారులు రోడ్లపై ప్రయాణించేటప్పుడు జాగ్రత్తగా వాహనాలు నడపాలని, నీటి ప్రవాహం, వర్షం వల్ల ఏర్పడిన గుంతలు వాహనదారులకు కనిపించక ప్రమాదానికి గురి అయ్యే అవకాశం ఉన్నందున జాగ్రత్తగా ఉండాలని కోరారు

## కారేపల్లి రైల్వే స్టేషన్లో సమస్యలపై బిజెపి నాయకులకు వినతి పత్రం





**సింగరేణి కారేపల్లి సూర్య మేజర్ :** సింగరేణి (కారేపల్లి జూలై 20)కారేపల్లి రైల్వే స్టేషన్లో నెలకొన్న అనేక సమస్యలపై జిల్లా బిజెపి సీనియర్ నాయకులు తురక నారాయణ ఆధ్వర్యంలో శనివారం ఖమ్మం జిల్లా కేంద్రంలో బిజెపి కేంద్ర నాయకులు తాండ్ర వినోద రావు, మాజీ ఎమ్మెల్సీ పొంగిలేటి సుధాకర్ రెడ్డి కి వివరించి వినతిపత్రం అందజేశారు. ప్రధానంగా కారేపల్లి మండల పరిధిలోని కారేపల్లి గాంధీనగరం పోసారం చీమలపాడు రైల్వే స్టేషన్లలో అనేక సమస్యలు నెలకొన ఉన్నాయని వాటిని పరిష్కరించాలన్నారు. అనేక సమస్యలు నెలకొని ఉన్నాయని వారికి వివరించారు. అలాగే సింగరేణి ప్రాంతం బొగ్గు గనులకు పుట్టిల్లుగా ఉందన్నారు. ఏడాది డిసెంబర్లో జరగనున్న సింగరేణి సంస్థ ఆవిర్భాగ వేడుకలను ఘనంగా నిర్వహించేలా చూడాలని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డిని కోరాలని నారాయణ నాయకులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీకి సంబంధించిన సింగరేణి మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పదోన్నతి పొంది బదిలీపై వెళ్తున్న సీనియర్ అసిస్టెంట్ ను సన్మానించిన అడిషనల్ డీసీపీ, మినిస్ట్రీయల్ స్టాఫ్



**ఖమ్మం, సూర్య బ్యూరో :** ఖమ్మం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా భాధ్యతలు నిర్వహిస్తున్న పి.రాము సీనియర్ అసిస్టెంట్ గా పదోన్నతి పొంది బదిలీపై 6 వ బెటాలియన్ (భద్రాద్రి కొత్తగూడెం) కు వెళ్తున్న నేపథ్యంలో ఈరోజు పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ఆడ్మిన్ నరేష్ కుమార్ ముఖ్యతిధిగా పాల్గొని ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. అదేవిధంగా 20 సంవత్సరాలు పాటు పోలీస్ శాఖలోని మినిస్ట్రీయల్ స్టాఫ్ విభాగంలో సీనియర్ సూపర్నెంట్ పని చేసి ఉద్యోగ విరమణ పొందిన ఆనంతరం ఆధ్యాత్మిక కార్యక్రమాలు, సామాజిక దృక్పథం, సేవా దృష్టి,మరియు తిరుమల తిరుపతి దేవస్థానానికి ధర్మాచారిగా గత ఐదు సంవత్సరాల నుంచి పనిచేస్తూ దైవ సేవలో ప్రతిష్టాత్మకమైనటువంటి డాక్టరేట్ పొందిన జే ఎస్ కె తులసీదాస్ ఈ సందర్భంగా సన్మానించారు. కార్యక్రమంలో కార్యాలయ ఏవో అక్తరునీసాబేగం, సెక్షన్ సూపరిండెంట్ జానకీరాం, యాసీన్ షరిఫ్, రాజలక్ష్మి , మినిస్ట్రీయల్ స్టాఫ్ పాల్గొన్నారు.

## సీఎం, డిప్యూటీ సీఎం చిత్రపటాలకు పాలాభిషేకం



**ముదిగొండ సూర్య మేజర్ న్యూస్:** ముదిగొండ మండల పరిధిలోని న్యూ లక్ష్మీపురం గ్రామంలో శుక్రవారం సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన మాజీ సర్పంచ్ కన్నయ్య, జిల్లా కాంగ్రెస్ మైనార్టీ నాయకులు మహ్మద్ అజ్గర్, రైతులు, నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు అనంతరం వారు మాట్లాడుతూ ఏకకాలంలో రుణమాఫీ చేయడం దేశ చరిత్రలోనే తొలిసారి అన్నారు. సుమారు 70 లక్షల మంది రైతులకు మేలు చేకూర్చేందుకు సీఎం రేవంత్‌రెడ్డి రూ.31 వేల కోట్లు నిధులు వెచ్చించి రుణమాఫీ ప్రకటించి, సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నారని చెప్పారు. రైతు డిక్లరేషన్‌లో భాగంగా రాహుల్ ఇచ్చిన మాట ప్రకారం రూ.2 లక్షల రుణమాఫీ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, వార్డు మెంబర్లు, తదితరులు పాల్గొన్నారు

## ఎంపీడీవో ఆఫీస్ ఏరియానుపరిశీలించిన "ఏడి.బి.రామకృష్ణ



**వైరా.సూర్యమేజర్ న్యూస్ :** వైరా ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక్ సూచనల మేరకు ఎండిఓ ఆఫీస్ ఏరియా విద్యుత్ లైన్లను పరిశీలించిన. విద్యుత్ శాఖఏడి, ఏఈ వైరా మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డు ఎండిఓ ఆఫీస్ చుట్టుపక్కల విద్యుత్ తీగల లైన్లను, టిపిసిసి కార్యదర్శి కట్ల రంగారావు తో, వైరా విద్యుత్ శాఖ ఏడి. బి రామకృష్ణ,ఏఈ ఏఈ.%ూ.ా.ా%. కుమార్, ఫోర్ మెన్ కే.శ్రీనివాసరావు, లైన్మెన్ సిహెచ్ కృష్ణ ప్రసాద్ తదితర బృందం పరిశీలించడం జరిగింది. అనంతరం అక్కడి ప్రజలకు ఏడి బి రామకృష్ణ పలు సూచనలు చేశారు. వర్షాకాలంలో ప్రజల అప్రమత్తంగా ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలని, లేకపోతే విద్యుత్ వల్ల ప్రమాదం ఉందని తెలియజేశారు. అతిత్వరలోనేఇంళ్ళకు ఆనుకుని ఉన్న విద్యుత్ వైర్లను తొలగిస్తామని వార్డ్ ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్ల సంతోష్, బండ్ల కృష్ణ, షేక్ పాషా,పదమూడవవార్డ్ ప్రజలుపాల్గొన్నారు.

# లంక సాగర్ ప్రాజెక్టు, కాలువలను పరిశీలించిన డాక్టర్ మట్టా దయానంద్

## అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచన

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ :** సత్తుపల్లి నియోజకవర్గం లో గత వారం రోజుల నుండి ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. చెరువులు ప్రాజెక్టులు జల కళను సంతరించుకున్నాయి. పెనుబల్లి మండలం లంక సాగర్ జలాశయం పూర్తి సామర్థ్యం తో నిండి అలుగు ప్రవహిస్తుంది. ఈ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ లంక సాగర్ ప్రాజెక్టును ఐబి శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. అలాగే సూరయ్య బంజర్, కొండ్రుపాడు గ్రామాల వ్యవసాయ భూములకు సంబంధించిన లంక సాగర్ కుడి కాలువలో ఎమ్మెల్యే సొంత ఖర్చులతో పూడికతీత పనులు చేపట్టారు. పూడికతీత అనంతరం కుడి కాలవలోని నీటి ప్రవాహాన్ని ఆయన పరిశీలించారు. వేంసూరు మండలం అరసర్లపాడు, కొండ్రుపాడు గ్రామాల మధ్య కట్టేలేరు వాగు బ్రిడ్జి వద్ద లంక సాగర్ ప్రాజెక్టు ఉండి వస్తున్న భారీ వరద ప్రవాహాన్ని ఐబీ అధికారులు కలిసి ఆయన పరిశీలించి చేపట్టవలసిన జాగ్రత్తలను సూచించారు. భారీ వర్షాలతో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారుల సూచనలు పాటించాలని





పోలీస్ శాఖ, రెవెన్యూ శాఖ, ఐబీ శాఖ అధికారులు పరిస్థితిని పర్యవేక్షించాలని మట్ట దయానంద్ విజ్ఞప్తి చేశారు.

# సీతారామ రీడిజైన్‌తో రూ.కోట్లు అవినీతి

## గోదావరి నీళ్లు సింగరేణికి రప్పిస్తా



**కారేపల్లి, సూర్య మేజర్ న్యూస్ :** సీతారామ ప్రాజెక్టు కాలువ నిర్మాణంలో రీడిజైన్‌లో రూ. కోట్ల అవినీతి జరిగిందని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ విమర్శించారు. కారేపల్లి ఎంపీడీవో కార్యాలయంలో తహసీల్దార్ ఎస్.సంపత్‌కుమార్ ఆధ్వర్యంలో శనివారం కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్‌లను లబ్ధిదారులకు ఎమ్మెల్యే పంపిణి చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీతారాప్రాజెక్టు రీడిజైన్ పేరుతో రూ.9వేల కోట్లతో కాలువలను తవ్వారన్నారు. వాటిని వినియోగంలోకి తీసుకవస్తూ జూలురుపాడు, ఏన్కూర్, వైరా మండలాలకు ఉపయోగపడే విధంగా వైరా చెరువుకు అనుసంధానం చేస్తున్నట్లు తెలిపారు. వచ్చే మూడేండ్లలో కారేపల్లికి సీతారామా నీటిని కారేపల్లికి రప్పిస్తానని హామీ ఇచ్చారు. రుణమాఫీ చరిత్రాత్మకమైనదని అర్హులైన ప్రతి రైతు కుటుంబానికి మాఫీ అందుతుందన్నారు. ఈ సందర్భంగా భూమి ఉండి పట్టా పాస్ బుక్ లేని రైతులకు రుణమాఫీ చేయాలని కోరుతూ సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పాలకవర్గం ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేసింది. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే పట్టా లేని రైతులకు కూడా రుణమాఫీ అయ్యేలా సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, మంత్రులతో మాట్లాడతానని హామీ ఇచ్చారు. అంతకు ముందు అనారోగ్యంతో మృతి చెందిన అర్మీజవాన్ తేజావత్ బాలాజీ మృతదేహాన్ని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ సందర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. పోలంపల్లిలో ఇటివల మృతి చెందిన జర్పుల పీక్లి కుటుంబాన్ని సందర్శించి అమె కుమారుడు జర్పుల ధోనీ ని పరామర్శించారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ మాలోత్ శకుంతల, ఎంపీటీసీ ఇమ్మడి రమాదేవి, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, పీసీసీ మహిళ ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, మండల కాంగ్రెస్ అధ్యక్షులు తలారి చంద్రప్రకాశ్, ఇమ్మడి తిరుపతిరావు, ఎస్సీ సెల్ అధ్యక్షులు మేదరి వీరప్రతాఫ్, సంత ఆలయ చైర్మన్ అడ్డగోడ ఐలయ్య, ఎస్టీ సెల్ నాయకులు వాంకుడోత్ గోపాల్, గుగులోత్ భీముడు, యువజన కాంగ్రెస్ నాయకులు మల్లెల నాగేశ్వరారవు, దారావత్ వినోద్, గుగులోత్ హర్ష, నూనానత్ సాయికిరణ్ పాల్గొన్నారు.



# "అమ్మ"మాట" అంగన్వాడి బాట

## జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు షేక్ లాల్ మొహమ్మద్



**వైరా.సూర్యమేజర్ న్యూస్ :** వైరా మండల పరిధిలోని ఖానాపురం గ్రామ పంచాయతీ అంగన్వాడీ. కేంద్రం లో శనివారము సూపర్ వైజర్.బీజాన్ బి.ఆద్వర్యం.లోఅమ్మ మాట అంగన్వాడీ. బాట లో.అక్షరాభ్యాసం కార్యక్రమం.లో.జిల్లా.పరిషత్ కో ఆప్షన్ సభ్యులు షేక్ లాల్ మహమ్మద్ పాల్గొని పిల్లలతో సామూహిక. అక్షరాభ్యాసం. చేహించినారు. అనంతరం. మాట్లాడుతూ. తల్లి తండ్రులు విధిగా తమ పిల్లలను అంగన్వాడీ. పంపించి వారికి ఫౌస్టిక ఆహారం తీసుకునేలా.చూడాలని. అలాగే గర్భిణీ స్త్రీలు ప్రభుత్వం. వారి ద్వారా.వచ్చే పౌష్టిక ఆహారం తీసుకోవాలి అని అన్నారు ఈ కార్యక్రమం.అంగన్వాడీటీచర్ మహబూబ్బి. ఆయా.ఆషా.పిల్లల.తల్లితండ్రులుహరికృష్ణ.పాల్గొన్నారు.

# చైతన్య టెక్నో స్కూల్‌లో విద్యార్థినీ విద్యార్థులతో రెడ్ కలర్ డే..



**ఖమ్మం, సూర్య టౌన్ న్యూస్ :** ఖమ్మం స్థానిక మామిళ్లగూడెం లోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్లో ప్రీ ప్రైమరీ విద్యార్థినీ విద్యార్థులతో రెడ్ కలర్ డే ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో పిల్లలందరూ రెడ్ కలర్ దుస్తులు వేసుకొని అందర్నీ ఆకర్షించారు, అంతేకాకుండా రెడ్ కలర్ సంబంధించిన వివిధ వస్తువుల్ని ప్రదర్శించారు, రెడ్ కలర్ కి సంబంధించిన ఆక్టివిటీస్ పిల్లలతో చేయించారు, ఇలాంటి కార్యక్రమాల ద్వారా పిల్లలకి కలర్ యొక్క ప్రత్యేకతలు తెలుస్తాయని తల్లిదండ్రులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ , డైరెక్టర్స్ శ్రీ విద్యా , డీజీఎం చేతన్ , ప్రిన్సిపల్ నీరజ,పిపిటి కోఆర్డినేటర్ గౌతమి, పిపిటి ఇంచార్జ్ గీత, ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు ఘన సన్మానం



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్ :** మండలంలోని నాయకన్ గూడెం ప్రాథమిక పాఠశాల నుండి ఇటీవలి జరిగిన పదోన్నతులు, బదిలీలో భాగంగా వేరువేరు పాఠశాలలకు వెళ్లిన ఉపాధ్యాయులకు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ రమణ,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎం. రవీందర్ రెడ్డి శనివారం కే.నేతాజీ కే.కవితాదేవి ఏ.సునీతలను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాలకు వారు చేసిన సేవలను కొనియాడారు ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని అందుకే ప్రతి ఒక్కరు విద్యార్థులను తీర్చిదిద్దుటకు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు స్వర్ణ కుమారి, ఉపాధ్యాయులు బాబు,శారద,నర్సయ్య వాసవి క్లబ్ జిల్లా సెక్రటరీ బూర్లె వేలాద్రినరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# వర్షాల పట్ల ప్రజలు అప్రమతంగా ఉండాలి





## కాజ్ వే గ్రామాల ప్రజలపై ప్రత్యేక దృష్టి సారించాలి

## అవసరమైతే ప్రజల రాకపోకలు నిలిపివేయాలి

## జిల్లా పరిషత్ సీఈవో వినోద్

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ :** వర్షాల పట్ల అధికారులు అప్రమతంగా ఉండాలని ఖమ్మం జిల్లా ప్రజాపరిషత్ సీఈవో వినోద్ సూచించారు.మండలం లోని బుద్దారం,సుర్దేపల్లి, చెన్నారం గ్రామాల కాజ్వే లను శనివారం పరిశీలించారు.పంచాయతీ మల్టీఫర్పస్ వర్కర్స్ చేపట్టిన పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. మండల అధికారులకు తగు సూచనలు,సలహాలు అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ...ఎడతెరిపి లేని వర్షాల వలన వచ్చే వరదల పట్ల అప్రమతంగా ఉండి ప్రజలను చైతన్యం చేయాలని సూచించారు. కాజ్వే ఉన్న గ్రామాల పై మండల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.వరదల ఉధృతి పెరిగితే వెంటనే గ్రామాలలో ముందస్తు సమాచారం అందించాలని సూచించారు.ప్రజలను అప్రమత్తం చేయాలని అన్నారు. అవసరమైతే రాకపోకలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. వర్షాల వలన సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పారిశుద్ధ్యం పనులు యుద్ధ ప్రతిపాదికన చేయించాలని అన్నారు. పంచాయతీ కార్యదర్శులు క్షేత్రస్థాయిలో ఉండి సేవలు అందించాలని సూచించారు. డ్రైనేజీలలో మురుగు నీరు లేకుండా ఎప్పటికప్పుడు శానిటేషన్ పనులు చేయించాలని అన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో.ఎం.యర్రయ్య, మండల పంచాయతీ అధికారి సిహెచ్ శివ, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటి చొరవతో కూసుమంచిలో ప్రభుత్వ జూనియర్ కళాశాల

**ఉత్తర్వులు జారీ చేసిన ప్రిన్సిపల్ సెక్రటరీ**

**ఈ విద్యా సంవత్సరం నుండే అందుబాటులోకి**

**సోమవారం నుంచి అడ్మిషన్ల ప్రారంభం**



**ఖమ్మం,సూర్య బ్యూరో :** బాధ్యతలు స్వీకరించి ఏడాది తిరగకముందే పాలేరు నియోజకవర్గాన్ని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా రోడ్లు, డ్రైనేజీలకు శంకుస్థాపనల చేయడం, మున్నేరుకు కరకట్ట నిర్మాణ పనులను ప్రారంభించడం , చెక్ డ్యాంల ఏర్పాటు అదేవిధంగా ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాలకు శాశ్వత భవన నిర్మాణానికి శంఖుస్థాపన చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేయడం లాంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూ వస్తున్నారు. ఈ క్రమంలోనే మంత్రి పొంగులేటి చొరవ నేపథ్యంలో ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ కూసుమంచి మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలని ఇంటర్మీడియట్ బోర్డ్ కు ఆదేశాలు ఇస్తూ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. 2024-25 ఏడాది నుంచే కళాశాల అందుబాటులోకి రావాలని ఆ జీవోలో పేర్కొన్నారు. ఈ నెల 22 సోమవారం నుంచి విద్యార్థినీ,విద్యార్థులు కళాశాలలో అడ్మిషన్ కు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. కూసుమంచిలో కళాశాల ఏర్పాటు పట్ల పాలేరు నియోజకవర్గానికి చెందిన విద్యార్థినీ, విద్యార్థులు వారి తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## భారీ వర్షాలు వరదల వల్ల గండి పడ్డ పెద్ద వాగు ప్రాజెక్టు స్థితి గతులను ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి వివరించిన మంత్రి తుమ్మల



**ఖమ్మం, (సూర్య బ్యూరో):** తెలంగాణ ఏపి రాష్ట్రాల ఉమ్మడి ప్రాజెక్ట్ గా ఉన్న పెద్దవాగు ప్రాజెక్ట్ 1981 లో నిర్మాణం పూర్తయ్యింది. రాష్ట్ర విభజన తో ప్రాజెక్ట్ తెలంగాణలో ఆయకట్టు ఆంధ్రాలో ఉంది.గత ప్రభుత్వాలు ప్రాజెక్ట్ మరమ్మత్తులు చేయకపోవడం వల్ల ప్రాజెక్ట్ కట్ట కోతకు గురైంది.గుబ్బల మంగమ్మ అటవీ ప్రాంతంలో 31 సెంటి మీటర్ల భారీ వర్షం వల్ల 80 వేల క్యూసెక్కుల వరద నీరు పోటేత్తడం తో కట్ట మూడు చోట్ల గండ్లు పడి వరద నీరు సమీపంలోని గుమ్మడి వల్లి కొత్తూరు నారాయణపురం గ్రామాలతో పాటు వేలేరుపాడు మండలంలో పలు గ్రామాలను ముంచెత్తింది.తెలంగాణ ప్రాంతంలో పంట నష్ట పోయిన రైతులని ఆదుకోవటానికి సీఎం రేవంత్ రెడ్డి పెద్ద మనస్సుతో ఉన్నారు.ప్రకృతి విపత్కర పరిస్థితుల్లో గతంలో 1989 లో ప్రాజెక్ట్ ఆనకట్ట తెగిపోయింది. మళ్ళీ 35 ఏళ్ల తరువాత భారీ వర్షాలు వరదల వల్ల ప్రాజెక్ట్ ఆనకట్ట తెగింది.వరదలో చిక్కిన 30 మందిని ఎలాంటి ప్రాణ నష్టం లేకుండా ఇరు రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయం చేసుకొని కాపాడామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.భారీ వర్షాలు వరదల వల్ల గండి పడ్డ పెద్దవాగు ప్రాజెక్ట్ స్థితిగతులు నష్టపోయిన రైతుల గూర్చి సీఎం రేవంత్ రెడ్డి కి మంత్రి తుమ్మల వివరించారు.పెద్దవాగు వరద బీభత్సం వల్ల నష్టపోయిన రైతాంగం వివరాలు సేకరించాల్సిందిగా సీఎం రేవంత్ సూచించారు. ముఖ్యమంత్రి సూచనలకు అనుగుణంగా పంట నష్టపోయిన రైతులు వివరాలు సేకరించాల్సిందిగా జిల్లా కలెక్టర్ కు మంత్రి తుమ్మల ఆదేశాలు జారీచేశారు.నష్టపోయిన రైతులకు ప్రత్యామ్నాయ పంటల సాగు కోసం ఇన్పుట్ సబ్సిడీ పై ప్రభుత్వం పరిశీలన చేస్తుంది.ఆస్తి నష్టం జరిగిన వారికి పంట నష్టం జరిగిన రైతులకు ప్రజా ప్రభుత్వం అండగా నిలుస్తామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటన చేసారు. ఆస్తి నష్టం జరిగిన వారికి పంట నష్టం జరిగిన రైతులకు ప్రజా ప్రభుత్వం అండగా నిలుస్తామని,ప్రాజెక్ట్ మరమ్మతుల కోసం ఇరు రాష్ట్రల అధికారులు సమావేశం నిర్వహించి తగిన కార్యచరణ చేస్తామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటన చేసారు.

## శభాష్ పోలీస్.. పార పట్టిన ఎస్సై





**అకాల వర్షాలకు రోడ్డుపై పడిన గుంటలను కంకర్తో స్వయంగా పూడ్చిన మధిర టౌన్ ఎస్ఐ సంధ్య..**

**మధిర, సూర్య మేజర్ న్యూస్ :** పోలీసులంటే కనికరం లేని కాటిన్యులని అందరూ అనుకుంటారు. కానీ అందులో కొందరు మానవత్వం కలిగిన అధికారులు కూడా ఉంటారు. అనే విషయం కొన్ని సందర్భాల్లో వెలుగు చూస్తుంది. అలాంటి సంఘటనే శనివారం మధిర పట్టణంలో చోటు చేసుకుంది. గత కొద్ది రోజులుగా మధిర పరిసర ప్రాంతాల్లో ఎడతెరపి లేకుండా వర్షం కురుస్తుండటంతో ప్రధాన రహదారులపై గుంతలు పడటం ఆ గుంటల్లో నీరు నిల్వడటంతో కొంతమందికి ఆ గుంతలు కనిపించక వాటిలో పడి ప్రమాదాలకు గురవుతున్నారు. ఆ విషయాలు సోషల్ మీడియాలో చూసిన మధిర టౌన్ ఎస్ఐ సంధ్య వెంటనే స్పందించి మధిర- విజయవాడ రహదారి పై పెట్రోల్ బంక్ ఎదురుగా ఉన్న గుంటను సంబంధిత ఆర్&బి, మున్సిపాలిటీ అధికారులు పట్టించుకోనప్పటికి మానవత్వంతో ఆలోచించి లా అండ్ ఆర్డర్ తో పాటు ప్రజల ప్రాణాలు కూడా ముఖ్యమే అని భావించి వెంటనే కంకర్ ట్రాక్టర్ ను తెప్పించి పారాపట్టి రహదారిపై పడిన గుంటలను పూడ్చారు. ఆమె చేసిన ఈ పనిని చూసి ప్రజలు ప్రశంసించారు. ప్రభుత్వ అధికారి అంటే ఒక్క తన పని మాత్రమే కాకుండా అన్ని పనులలోనూ చొరవ చూపించడాన్ని చూసి స్థానిక ప్రజలు ఎస్సై సంధ్యకు కృతజ్ఞతలు తెలిపారు. మహిళా ఎస్సీ ఐన, ప్రజల రాకపోకలకు ఆటంకంగా మారిన గుంతలను మానవత్వంతో పారపట్టి పూడ్చి పలువురికి ఆదర్శంగా నిలుస్తున్న ఎస్ఐ సంధ్యని....అందరూ శభాష్ అంటున్నారు.

### మాటూరుపేట పిహెచ్సిలో సుఖప్రసవం చేసిన డాక్టర్ వీరబాబు

**మధిర సూర్య రూరల్ న్యూస్ :** మాటూరిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు వైద్యాధికారి డాక్టర్ వీరబాబు,స్టాప్ నర్సింగ్ ఆఫీసర్ రజిని ఆధ్వర్యంలో నిదానపురం గ్రామానికి చెందిన నల్లగట్ల కావేరి కి రెండవకాన్పు, నార్మల్ కాన్పు జరిగినది ఈ కాన్పులో ఆమెకు పాప పుట్టినది.తల్లి,బిడ్డ ఆరోగ్యంగా ఉన్నారు. పుట్టిన పాప 3.25కేజీ ల బరువుతో ఆరోగ్యవంతముగా పుట్టినది. పుట్టిన వెంటనేతల్లిపాలు పట్టించడం జరిగింది. పాపకు వ్యాధినిరోధక టీకాలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా నిదానపురం గ్రామస్తులు వైద్యులు వైద్య సిబ్బందిని అభినందించినారు.



## వర్షాల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలి

### తహసిల్దార్ శేషగిరిరావు, ఎస్సై రవి





**ఏన్కూరు సూర్య మేజర్ న్యూస్ :** మండల ప్రజలు వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తాహాసిల్దార్ శేషగిరిరావు, ఎస్సై బాదావత్ రవి కోరారు. శనివారం తహసిల్దార్, ఎస్సై లు మండల పరిధిలోని రేపల్లెవాడ, నాచారం, రంగాపురం, జన్నారం, మేడేపల్లి వాగులను పరిశీలించారు. గత నాలుగు రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రజలు ఎలాంటి ప్రమాదాలు జరిగిన మాకు తెలియజేయాలని కోరారు. మండలంలో ఎక్కడైనా లోతట్టు ప్రాంతాలు ఉంటే వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులను కోరారు. పిల్లలను సరదా కోసం వాగుల వద్దకు ఈత కొట్టేందుకు వెళ్లకుండా చూడాలన్నారు. మత్స్యకారులు చేపలు పట్టేందుకు వాగులు, చెరువులు, కుంటల వద్దకు వెళ్ళరాదని కోరారు. ప్రజలు తమ ఇళ్ల వద్ద నీళ్లు నిలవకుండా చూసుకోవాలని కోరారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

### ఇరిగేషన్ ఎంప్లాయిస్ యూనియన్ నూతన జిల్లా అధ్యక్షుడు గా ' రమణారెడ్డి '



**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్ ):** ఇరిగేషన్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడిగా జుజ్జూరి రమణారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఖమ్మం లో శనివారం ఆ యూనియన్ కార్యవర్గ సమావేశం టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు అబ్దుల్ హాసన్, ఎన్నికల అధికారి వీరనారాయణల పర్యవేక్షణలో నూతన జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన జుజ్జూరి రమణారెడ్డి బోనకల్ సబ్ డివిజన్ లో నీటిపారుదల శాఖలో వర్క్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తూ ఆ యూనియన్ బాధ్యులుగా వివిధ పదవులను చేపట్టి ఉద్యోగుల సమస్యలపై వాటి పరిష్కారానికి కృషి చేస్తూ ఇరిగేషన్ ఎంప్లాయిస్ యూనియన్ లో చురుకైన నాయకుడిగా గుర్తింపు పొందారు. తనను ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికలకు సహకరించిన, టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ హాసన్, మరియు కార్యవర్గ సభ్యులందరికీ రమణారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని నీటిపారుదల శాఖలో పనిచేసే ఉద్యోగులందరికీ అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికై తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నూతన జిల్లా అధ్యక్షుడిగా రమణారెడ్డి ఎన్నిక పట్ల బోనకల్ సబ్ డివిజన్ డిఈఈ తమ్మారపు వెంకటేశ్వర్లు, ఏఈఈ, కూరపాటి రాజేష్, కార్యాలయ సిబ్బంది, మండలంలోని ప్రజా ప్రతినిధులు, పలు పార్టీలకు చెందిన ముఖ్యమైన నాయకులు, వివిధ శాఖల అధికారులు అభినందనలు తెలిపారు.ద

## భారీ వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### ఖమ్మం అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్



**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):** జిల్లాలో నిరంతరం వర్షాలు కురుస్తుండడంతో రాబోవు రెండు రోజులు ఇబ్బంది పరిస్థితి ఉండటంతో మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఖమ్మం అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ తెలిపారు. గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండల పరిధిలోని చిన్నబీరవల్లి, రాపల్లి గ్రామాల మధ్య రోడ్డు పైకి వచ్చి వర్షపు నీరు ప్రవహిస్తున్న వాగును రెవెన్యూ, పంచాయతీరాజ్ అధికారులతో కలిసి అయన పరిశీలించారు. భారీ వర్షాల వల్ల మండలంలోని వాగులు, వంకలు పొంగిపొర్లనున్నాయని చెరువులు, వాగులు వద్ద ఎలాంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కూలిపోయే ఇళ్లలో నివసించే కుటుంబాలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. సంబంధిత శాఖ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ పర్యవేక్షణ లోపించకుండా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ అనిశెట్టి పున్నం చందర్, ఎంపీడీవో లకావత్ రాజు, ఎంపీఓ శాస్త్రి, గిర్ధావర్ గుగులోతు లక్ష్మణ్ పాల్గొన్నారు.

# దమ్మపేట లో పర్యటించిన డీపీవో చంద్రమౌళి, డిఎల్ పిఓ రమణరావు

**-లోతట్టు ప్రాంతాలు పరిశీలన..**
**-పారిశుధ్యంలో జాగ్రత్తలు వహించాలని ఆదేశాలు**







దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ )- గత అయిదు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు కారణంగా పట్టణంలో డ్రైనేజి వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండడంతో ఎక్కడి నీరు అక్కడ నిలిచిపోయాయి. రహదారులు స్తంభించడంతో స్థానిక మండల పంచాయతీ అధికారి రామారావు జిల్లా అధికారులకు సమాచారం అందించడంతో పంచాయతీ జిల్లా అధికారులు చంద్ర మౌళి, రమణరావు లు శనివారం పట్టణంలో పర్యటించారు. ఈ సందర్బంగా స్థానిక షాదీఖానా సమీపంలో వర్షపు నీరు నిలిచి ఉన్న డ్రైనేజి లను పరిశీలించారు. వరద నీరు స్టాంభించడం గల కారణాలను మండల అభివృద్ధి అధికారి రవీంద్ర రెడ్డి, పంచాయతీ అధికారి రామారావు లను అడిగి తెలుసుకున్నారు.ఈ క్రమంలోనే తుఫాన్ తగ్గిన తరువాత డ్రైనేజి వ్యవస్థకు సంబందించిన పూర్తి సమాచారాన్ని అందించాలని అధికారులకు ఆదేశించారు. డ్రైనేజి వ్యవస్థ మెరుగుపడేలా చర్యలు చేపట్టాలని అన్నారు. అంతే కాకుండా మార్కెట్ యార్డ్ సమీపంలో బీ టి రోడ్ ను పరిశీలించారు. ఆ ప్రాంతంలోనే కురిసిన వర్షాలకు నీట మునిగిన ఇళ్లను పరిశీలించారు. జాగ్రత్తగా ఉండాలని ప్రజలకు తెలిపారు. అనంతరం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో స్థానిక పంచాయతీ అధికారులతో సమావేశం అయ్యారు. ఈ దిశలోనే జిల్లా పంచాయతీ అధికారి మాట్లాడుతూ తుఫాన్ కారణంగా నిలిచిపోయిన వర్షపు నీటి వలన దోమలు పెరిగి విషజ్వరాలు వ్యాపిస్తాయని కాబట్టి పారిశుద్యం విషయంలో జాగ్రత్తలు వహించాలని అధికారులకు తెలిపారు. మండలంలో ఉన్న ప్రతి గ్రామ పంచాయతీ లో బ్లీచింగ్, చల్లి ఆయిల్ స్ప్రే లు నిర్వహించాలని సూచించారు. పంచాయతీ ల పరిశుద్యంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు ఈ కార్యక్రమం లో స్థానిక సెక్రటరీ సురేష్, తదితరులు ఉన్నారు.

# రాష్ట్ర 5వ మహాసభకు ఆటో, మోటార్ కార్మికులు తరలిరావాలి

**-మోహన్ రావు, మోత్కూరి మల్లికార్జున.**




ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్) - ఈనెల 21న ఇల్లెందులో జరుగు తెలంగాణ ప్రగతిశీల ఆటో, మోటార్ వర్కర్స్ ఫెడరేషన్ ఐఎఫ్టియు రాష్ట్ర5వ మహాసభను జయప్రదం చేయాలని ఆటో, మోటర్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు డి.మోహన్ రావు, మోత్కూరి మల్లికార్జునరావు కార్మికులకు పిలుపునిచ్చారు.శనివారం ఇల్లెందు ఐఎఫ్టియు కార్యాలయంలో ఇల్లందు బ్రాంచ్ అధ్యక్షులు పల్లి సుధాకర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఇల్లందు బ్రాంచ్ కార్యవర్గ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ఆటో, మోటార్ కార్మికుల పట్ల ప్రభుత్వాలు వివక్షత చూపుతున్నాయని విమర్శించారు. మోటార్ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. డ్రైవర్ల పట్ల కేంద్ర ప్రభుత్వం కఠినమైన చట్టాలు తీసుకొచ్చి కటకటాలపాలు చేస్తున్నాయని విమర్శించారు.మోటార్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ఈ మహాసభలో చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని అన్నారు.ఈ మహాసభలో ఐఎఫ్టియు రాష్ట్ర అధ్యక్షులు ఐ.కృష్ణ ప్రారంభోపన్యాసం చేస్తారని,ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. జనార్దన్ ముఖ్య వక్త గా హాజరై ప్రసంగిస్తారని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నరాటి వెంకటేశ్వర్లు, నాయకులు డి. నూనేశ్వరరావు, రేసు అంజయ్య, రేసు కృష్ణ, జగన్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీలో పిల్లల పేర్లను నమోదు చేయండి



**- పిల్లల భవితకు పునాది వేయండి**
**- అంగన్‌వాడిలో మొక్కలు నాటి బడిబాటను ప్రారంభించిన కౌన్సిలర్ ఆమని**

కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్‌న్యూస్) - రెండున్నర సంవత్సరాలు దాటిన చిన్నారులను అంగన్‌వాడీ ప్రిప్రైమరి స్కూళ్ళలో చేర్పించి మానసిక ఒత్తిడి లేని విద్యను అందించాలని 28వ వార్డు కౌన్సిలర్ మండల ఆమని పిలుపునిచ్చారు. మహిళాభివృద్ధి శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న అమ్మమాట-అంగన్‌వాడీ బడిబాట ర్యాలీని కౌన్సిలర్ ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ పూర్వ పాఠశాల విద్యా కార్యక్రమాల్లో భాగంగా రూపొందించిన పాఠ్యప్రణాళిక అంశాలు, బోధనా అంశాలు పిల్లలకు మంచి అలవాట్లు, జ్ఞానంతో కూడిన విద్యాబోధన జరుగుతుందన్నారు. వీటన్నింటిని ప్రతి తల్లితండ్రులు తమ పిల్లలకు అందించడంలో ప్రోత్సహించాలని తల్లితండ్రులకు విజ్ఞప్తి చేశారు. ఆటపాటలతో ఆనందంగా పిల్లలు ఇష్టపూర్వకంగా చదువులు నేర్చుకుంటారని పేర్కొన్నారు. అన్ని ప్రభుత్వ పాఠశాలతో పాటు అంగన్‌వాడీ సెంటర్లలో రెండున్నర సంవత్సరాల పిల్లలకు యూనిఫామ్, బుక్స్ మంచి పౌష్టికాహారం అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు ఎం.ప్రవీణ, ఆయా వనమాల, సామాజిక కార్యకర్త పట్టణ ప్రముఖ యోగా గురువు గుమలాపురం సత్యనారాయణ, చిన్నారులు, వారి తల్లితండ్రులు పాల్గొన్నారు.

# ప్రధానోపాధ్యాయురాలికి ఘన సన్మానం



గుండాల, సూర్య (మేజర్ న్యూస్)- గత పది సంవత్సరాలుగా మండల పరిధిలోని పోతిరెడ్డిగూడెం గ్రామంలోని పాఠశాలలో విధులు నిర్వహించి అందరి మన్నలను పొంది బదిలీపై వెళుతున్న ప్రధానోపాధ్యాయురాలు పద్మను జడ్పిటిసి వాగబోయిన రామక్క ఆధ్వర్యంలో ఆ గ్రామస్తులు శనివారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ కౌసల్య, చైర్ పర్సన్ సుజాత, గ్రామస్తులు వూకే. బాబు, పొట్టయ్య, అలివేందర్, పోతయ్య, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వాగులను పరిశీలించిన అధికారులు

గుండాల, సూర్య (మేజర్‌న్యూస్) - మండలంలోని ఏడు మెలికలవాగును, మల్లన్న వాగును స్థానిక తహసిల్దార్ ఇమ్మానుయేల్, ఎంపీడీవో సత్యనారాయణ, గుండాల సీఐ రవీందర్‌లు శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారీ వర్షాలు కురుస్తున్నందున ప్రజలు అధికారుల సూచనలు పాటించాలని తెలిపారు. ఒకవేళ నీటి ప్రభావం వల్ల రోడ్డు కు ఆటంకం కలిగితే,రోడ్లపై నుంచి నీరు ప్రవహిస్తుంటే అట్టి రోడ్లను దాట రాదని, పశువుల కాపరులు కూడా తమ పశువులను వాగులు దాటించటం చేయరాదని అన్నారు. మత్స్యకారులు కూడా చేపలు పట్టుటకు వెళ్లరాదని, ప్రజలు కూడా ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులను దాటరాదని ఎవరైనా వ్యక్తులు ప్రమాదవశాత్తు చిక్కుకొనిపోతే అధికారులకు తెలియజేయాలని సూచించారు. అత్యవసర పరిస్థితులలో డయల్ 100/112 కు సమాచారం ఇవ్వాలని అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే బయటికి వెళ్లాలని, కరెంట్ పోల్స్ ఈ సమయంలో ముట్టుకోవద్దని కరెంట్ షాక్ వచ్చి మరణించే ప్రమాదం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలి

**-ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు గుండాల సుజన్**

పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) - మండలపరిధిలోని వికలాంగుల కాలనీ ప్రభుత్వ స్కూల్ ను ఏఐఎస్ఎఫ్ ప్రతినిధి బృందం శనివారం సందర్శించి పలు సమస్యలను వెలికి తీసింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు గుండాల సుజన్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటయి రెండు వందల రోజులు పైబడిన ఇంకా విద్యార్థులకు మౌలిక వసతులు ఏర్పాటు చేయడంలో ప్రభుత్వం విఫలం చెందిందన్నారు.గత పాలకులు చేసిన తప్పిదాలను మళ్లీ ఈ ప్రభుత్వం అనుసరిస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వికలాంగుల కాలనీ ప్రభుత్వ పాఠశాల సమస్యల నిలయంగా మారిందని వెంటనే డిఈఓ, ఎంఈఓ స్పందించి వెంటనే స్కూల్ నీ సందర్శించాలని కోరారు. అదేవిధంగా పాఠశాలలో చదువుకునే విద్యార్దులకు కనీస సౌకర్యాలు అయిన మూత్రశాలలు, మరుగుదొడ్లు, మినరల్ వాటర్ సౌకర్యాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో చందులాల్, మహేష్, రాకేష్, పవన్ తదితరులు పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com
ఆదివారం 21, జులై 2024

# సివిల్స్‌లో తెలంగాణ జెండా ఎగరేయాలి

- జాతీయ స్థాయి పరీక్షల్లోనూ మన సత్తా చాటాలి
- "రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం" తో సివిల్స్ ఆశావహులకు చేయూత
- సింగరేణి సహకారంతో వినూత్న పథకాన్ని ప్రారంభించిన సిఎం, డిప్యూటీ సీఎంలు
- సివిల్స్ మెయిన్స్ రాసే అర్హులందరికీ రూ.లక్ష ప్రోత్సాహకం
- ఈ ఏడాది నుండే అమలు
- 2023 సివిల్స్ విజేతలు, 2024లో మెయిన్స్ రాసే అభ్యర్థులు హాజరు
- ప్రోత్సాహక పథకం ప్రారంభించడంపై పలువురి హర్షం






కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) – సివిల్స్ ప్రిలిమినరీ పరీక్షలు పాసైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యుఎస్ అభ్యర్థుల్లో అర్హులకు రూ.లక్ష చొప్పున ఆర్థిక సహాయం అందించే రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం పథకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు శనివారం ప్రగతి భవన్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఎం ఎ.రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. సివిల్స్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్షలో ఉత్తీర్ణులైన తెలంగాణ అభ్యర్థులకు శుభవార్త. సింగరేణి సామాజిక బాధ్యత కార్యక్రమంలో భాగంగా ప్రోత్సహక పథకం ప్రారంభించినట్లు తెలిపారు. ఉద్యోగ నియామకాల కోసం తెలంగాణ పోరాటం జరిగిందని.. ఎందరో యువత త్యాగాల పునాదులపై సొంత రాష్ట్రం కల సాకారమైందన్నారు. ఈ నేపథ్యంలో నిరుద్యోగుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వం ఉద్యోగాల భర్తీకి చర్యలు తీసుకుంటుందన్నారు. అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లో 30 వేల ఉద్యోగ నియామక పత్రాలు అందించామన్నారు. ఈ అసెంబ్లీ సమావేశాల్లో జాబ్ క్యాలెండర్ను ప్రవేశ పెడుతున్నట్లు ప్రకటించారు. అలాగే తెలంగాణ యువతలో ప్రతిభకు కొరవ లేదని.. జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లోనూ తెలంగాణ సత్తాను చాటాలన్నారు. ముఖ్యంగా సివిల్స్ లోనూ ఎక్కువ మంది విజయం సాధించాలన్న ఉద్దేశంతో సింగరేణి సంస్థ సహకారంతో "రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం" పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించామని తెలిపారు. అనంతరం డిప్యూటీ సిఎం ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ.. సివిల్స్ లాంటి పోటీ పరీక్షలకు సన్నద్ధం కావడం అభ్యర్థులకు వ్యయప్రయాసలతో కూడిన అంశమన్నారు. అలాంటి వారికి ఆర్థిక తోడ్పాటును అందించడం ద్వారా వారి ఇబ్బందులను కొంత దూరం చేయాలన్న మంచి లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి చొరవతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. సింగరేణి తరపున దీన్ని చేపట్టడం అభినందించదగిన విషయమన్నారు. ఈ ఏడాది సివిల్స్‌లో జాతీయ స్థాయిలో ప్రతిభ చాటిన 40 మంది అభ్యర్థులు, ప్రస్తుతం సివిల్స్‌కి సన్నద్ధం అవుతున్నవారు కూడా కార్యక్రమంలో పాల్గొనడం మంచి పరిణామమన్నారు. తెలంగాణలో ప్రతిభావంతులను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడూ ముందు ఉంటుందనడానికి ఈ కార్యక్రమమే గొప్ప నిదర్శనమన్నారు. అనంతరం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి మాట్లాడుతూ.. తాను సివిల్స్‌లో చేరిన తొలినాళ్లలో ముఖ్యమంత్రిని కలవడానికి రెండేళ్ల సమయం పట్టిందని గుర్తుచేసుకున్నారు. నేడు సివిల్స్ లో విజేతలుగా నిలిచిన తెలంగాణ బిడ్డలను అభినందించేందుకు.. అలాగే సివిల్స్ రాస్తున్న యువతకు ఆర్థిక చేయూత ఇచ్చి ఆశీర్వదించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, ఇతర మంత్రులంతా రావడం గొప్ప విషయమన్నారు. సివిల్స్ విజేతలు తమ నడవడికతో పేదలకు ఎప్పుడూ సేవకులుగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ స్వాగతోపన్యాసం చేస్తూ.. తాను సివిల్స్కు ప్రిపేర్ అయ్యే సమయంలో కోచింగ్ కోసం 2 వేలు లభించక ఇబ్బంది పడ్డానని.. అలాగే రూ.50 విలువ చేసే పుస్తకం కొనుగోలుకు వారం రోజులు వేచి చూడాల్సిన పరిస్థితి ఉండేదన్నారు. ఇలాంటి ఇబ్బందులను దూరం చేసి తెలంగాణ నుంచి వీలైనంత ఎక్కువ మందిని సివిల్స్లో విజయం సాధించేలా ప్రోత్సహించే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యంలో సింగరేణి తరపున భాగస్వామిగా ఉండటం ఆనందకరమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి చొరవతో ఎక్కువ మంది లబ్ధిదారులకు ప్రయోజనం చేకూరేలా ఈ పథకాన్ని రూపొందించినట్లు వెల్లడించారు.

– 2023 లో ఎంపికైన సివిల్స్ అభ్యర్థులకు అభినందనలు.. జ్ఞాపికల బహూకరణ

2023 లో తెలంగాణ రాష్ట్రం నుండి సివిల్స్ కు ఎంపికైన 35 అభ్యర్థులను, ఐఎఫ్ఎస్‌కు ఎంపికైన ఆరుగురిని ఈ సమావేశంలో రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, ఇతర మంత్రులు ఘనంగా సన్మానించారు. ఈ యువకులను స్ఫూర్తిగా తీసుకొని తెలంగాణ నుండి మరింత మంది సివిల్స్‌కు ప్రయత్నించాలని అటువంటి వారికి రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం ద్వారా చిరు చేయూత లభిస్తుందన్నారు. ఇంత మంచి పథకానికి రూపకల్పన చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, సీతక్క, జూపల్లి కృష్ణారావు ప్రభుత్వ సలహాదారులు వేం.నరేందర్ రెడ్డి, హర్కర వేణుగోపాల్ రావు, ఎంపీలు రామసహాయం రఘురామ్ రెడ్డి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, సింగరేణి ప్రాంత ఎమ్మెల్యేలు కోరెం కనకయ్య, వివేక్ వెంకటస్వామి, పాయం వెంకటేశ్వర్లు, కె.ప్రేమ సాగర్ రావు, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, మట్టా రాగమయి, కనీస వేతనాల కమిషన్ ఛైర్మన్ జనక్ ప్రసాద్, ఇంధన శాఖ కార్యదర్శి రోనాల్డ్ రోస్, సీఎంవో సెక్రటరీ మాణిక్ రాజ్, స్పెషల్ సెక్రటరీ కృష్ణభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## నర్సరీల అభివృద్ధికి అధికారులు ప్రణాళికలు రూపొందించాలి

### –ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి రాహుల్



చుంచుపల్లి,సూర్య (మేజర్‌న్యూస్) – ఐటీడీఏ ఆధ్వర్యంలో నడపబడుతున్న గరిమీళ్ళపాడులోని నర్సరీని ఆధునికరించి వివిధ రకాల పండ్ల మొక్కలు, కూరగాయల మొక్కలను నాటించి నర్సరీని అభివృద్ధి చేయడానికి సంబంధిత అధికారులు ప్రణాళికలు రూపొందించాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ అన్నారు. శనివారం కొత్తగూడెం గరిమీళ్ళపాడులోని నర్సరీని ఆయన సందర్శించారు.నర్సరీలో ఉన్న ప్రదేశాలను ఆయన క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ ప్రస్తుతం నర్సరీ పెంపకం, పండ్ల తోటల పెంపకం తీరు బాగానే ఉన్నదని, అయినా ఇంకా 50% ఖాళీ ప్రదేశం ఉన్నందున వివిధ రకాల కూరగాయల తోటలు, వివిధ రకాల పండ్లతోటలు వేసి వాటి సంరక్షణ బాధ్యత తీసుకోవాలన్నారు. నర్సరీని అభివృద్ధి చేయడానికి కృషి విజ్ఞాన కేంద్రం సైంటిస్టు ద్వారా ఏ ఏ విభాగాలలో ఏ మొక్కలు వేస్తే పెరుగుతాయో వాటికి సంబంధించిన స్థలం పరిశీలన చేసి నివేదికలు సమర్పించాలని అన్నారు. ఇంకా నర్సరీని అభివృద్ధి చేయడానికి రాజమండ్రిలోని కడియం మండలంలో ఉన్న నర్సరీని ఉద్యానవన అధికారి, వ్యవసాయ అధికారి సందర్శించి అక్కడ ఉద్యానవనం లో పండ్ల తోటలు, కూరగాయల తోటలు పండించడానికి ఎటువంటి పద్ధతులు అనుసరిస్తున్నారో తెలుసుకొని అదే విధంగా గరిమీళ్ళపాడు నర్సరీని డెవలప్ చేయడానికి సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ ఉద్యానవన అధికారి అశోక్, ఎన్ఆర్ఈజీఎస్ టిఏ నాగరాజు, డిఆర్డిఏ ప్లాంటేషన్ మేనేజర్ రాజు, కృష్ణ విజ్ఞాన కేంద్రం సైంటిస్ట్ శివ తదితరులు పాల్గొన్నారు.

## వరదల ముప్పు ప్రాంతాలను పరిశీలించిన ఎంపీడీవో

పినపాక, సూర్య (మేజర్‌న్యూస్) – గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో పినపాక మండలంలో పలు రహదారులతో పాటు పంట పొలాలు జలమయమయ్యాయి. శనివారం పినపాక మండలపరిధిలో గల ఎల్చిరెడ్డిపల్లి, ఉప్పాక, సింగిరెడ్డిపల్లి బయ్యారం గ్రామపంచాయతీలలో పినపాక ఎంపీడీవో రామకృష్ణ, ఎంపీఓ వెంకటేశ్వరరావు పర్యటించారు. వరద ప్రభావంతో దెబ్బతిన్న రహదారులను పరిశీలించారు. ఉప్పాక గ్రామంలో చెరువుకు అలుగుతో మార్తా సంపత్ ఇంటి ముందు నుండి యుపిఎస్ పాఠశాల వరకు ప్రవహిస్తున్న నీటిని పరిశీలించారు. ఎల్చిరెడ్డిపల్లి గ్రామంలో డ్రైనేజీని పరిశీలించారు. సింగిరెడ్డిపల్లి వెంకటరావుపేట గ్రామంలో పలు రహదారులను పరిశీలించారు. వరద ప్రభావిత ప్రాంతాలలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సీజనల్ వ్యాధులు వ్యాపించే అవకాశం ఉందని ప్రజల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. గ్రామాలలో డ్రైనేజీ వ్యవస్థ పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సెక్రటరీలు పంచాయతీ అధికారులు పాల్గొన్నారు.





# రైతులందరికీ బేషరతుగా రుణమాఫీ చేయాలి ..



**-వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు నష్టపరియారం ఇవ్వాలి**
**- రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి ముత్యాల**

పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)-రాష్ట్రంలో వ్యవసాయ రుణం తీసుకున్న ప్రతి రైతుకి బేషరతుగా రుణమాఫీ చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి ముత్యాల విశ్వనాధం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం జిల్లా అధ్యక్షులు చంద్ర నరేంద్ర కుమార్ అధ్యక్షతన సి ఆర్ భవన్ సిపిఐ కార్య లయంలో జరిగిన రైతు సంఘం జిల్లా కార్యాలయ బ్యారర్స్ సమావేశంలో ఆయన మాట్లాడారు.ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకుపంట్ట నష్టపోయిన రైతులుకు నష్టపరిహారం ఇచ్చి అదుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు రూ 2 లక్షల రుణమాఫీని బ్యాంకులలో రుణం తీసుకున్న ప్రతి రైతుకూ వర్తింప చేయాలని ఆయన కోరారు. అదేవిధంగా రాష్ట్రంలో ఉన్న కౌలు రైతులందరికీ గుర్తింపు కార్డులు మంజూరు చేసి వారికి కూడా రుణమాఫీ చేయాలని, అలాగే రీషెడ్యూల్ చేసిన రుణాలకు కూడా మాఫీ వర్తింప చేయాలని కోరారు. డాక్టర్ స్వామినాథన్ కమిషన్ చెప్పిన విధంగా రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించి రైతన్న అప్పులు ఊబిలోకి కూరుకోకుండ కాపాడాలన్నారు. అంబ సత్రం భూములు సాగు చేస్తున్న రైతులకు, పోడు భూముల రైతులు అందరికీకూడా వర్తింప చేయాలన్నారు. అదేవిధంగా వ్యవసాయ ఉత్పత్తులను భద్రపరుచుకోవడానికి విస్తృతంగా వ్యవసాయ గిడ్డంగులని ఏర్పాటు చేయాలని, రైతుబంధు 15 ఎకరాల వరకు రైతులందరికీ వర్తింపజేయాలని ఎరువుల ధరలు తగ్గించి రైతులను ఆదుకోవాలన్నారు. యంత్ర లక్ష్మీ పథకాన్ని పునరుద్ధరించి రైతులందరికీ సబ్సిడీతో వ్యవసాయ పనిముట్లను తక్కువ రేటుకు అందజేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే రెండు లక్షల పైన రుణం ఉన్న రైతులకు ముందుగా ఎక్కువగా ఉన్న రుణం చెల్లించమనే నిభందన ఎత్తి వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం గౌరవ అధ్యక్షులు ఏపూరి బ్రహ్మం, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రావులపల్లి రవికుమార్, సలిగంటి శ్రీనివాస్, జిల్లా నాయకులు వీసంశెట్టి పూర్ణచంద్రరావు, గుగులోత్ రామచందర్, సపావత్ రవికుమార్ ,బొల్లోజు వేణు,కోటి నాగేశ్వరావు, భానోత్ నెహ్రూ,వాడే లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాలను సన్మానించిన పాలకవర్గ సభ్యులు, సిబ్బంది



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)- తెలంగాణా రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్‌గా నూతనంగా నియమితులైన ఉమ్మడి ఖమ్మం, భద్రాద్రి జిల్లాల డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావును డిసిఎంఎస్ పాలకవర్గం సభ్యులు, సిబ్బంది ఘనంగా సన్మానించారు. శనివారం ఖమ్మంలోని డిసిఎంఎస్ కార్యాలయంలో కొత్వాల అధ్యక్షతన పాలకవర్గం సమావేశం నిర్వహించారు. డిసిఎంఎస్ అభివృద్ధి పై చర్చించారు. ఈ సందర్భంగా మార్కెఫెడ్ డైరెక్టర్ గా మొదటిసారిగా కార్యాలయానికి వచ్చిన కొత్వాల ను పాలకవర్గం, సభ్యులు సత్కరించి, అభినందించారు.ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ డైరెక్టర్లు పరుచూరి రవికుమార్, జక్కుల లక్ష్మయ్య, కంచరపు వెంకటేశ్వర్లు, తోళ్ళ కోటయ్య, డిసిఎంఎస్ బిజినెస్ మేనేజర్ కే సందీప్, డిసిఓ కార్యాలయం అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఎండీ ఆసిఫ్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు, సైడ్ డ్రైనేజీ నిర్మించాలని గ్రామస్తుల ఆందోళన

జూలూరుపాడు, సూర్య (మేజర్‌న్యూస్) - మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండల పరిధిలోని రామచంద్రపురం డబల్ బెడ్ రూమ్ సమీపంలోని వీధులు చెరువులను తలపిస్తున్నాయి. వీధుల్లో సీసీ రోడ్డు నిర్మించాలని సిపిఎం మండల కమిటీ సభ్యులు భానోత్ మధు ఆధ్వర్యంలో గ్రామస్తులు డిమాండ్ చేసారు. ఈ సందర్బంగా మధు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల క్రితం డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను నిర్మించారనీ, వర్షాకాలం సమయంలో అంతర్గత రోడ్డు నీటి మయం అవుతున్నాయని తెలిపారు. సీసీ రోడ్డు, సైడ్ డ్రైనేజీ సౌకర్యం లేకపోవడంతో డబల్ బెడ్ రూమ్ ఇళ్లలోని ప్రజలు బయటకు రాలేని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేసారు. పంచాయతీ సిబ్బంది పారిశుధ్యం పనులు నిర్వహించడంలేదని, ప్రత్యేక అధికారులు గ్రామాలల్లో పరిస్థితులను పరిశీలించకపోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు. మండలంలో ప్రత్యేక అధికారుల పాలన పరిపాలన పడకేసిందన్నారు. అధికారులు స్పందించి స్థానిక సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు వల్లమల్ల చందర్ రావు, పద్దం సుగుణ, గుండెపుడి శాఖ కార్యదర్శి ఇల్లంగి సీతారాములు, ఈసం నరసింహారావు, తాటి ఇందిరా, ముక్తి లక్ష్మి, ముక్తి రాజులు, బాసు, గోపాల్, జరా మల్లయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.



## జిల్లా అధికారి గారు ఆదేశాలు సరే...

**-పంచాయతీ లలో నిధులు ఏవి...జర చూడండి సార్..**

దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) - తుఫాన్ కారణంగా కురుస్తున్న వర్షాలకు డ్రైనేజి వ్యవస్థ లోపాలు కారణ గా పట్టణంలో వర్షపు నీరు స్తంభించడంతో శనివారం పంచాయతీ జిల్లా అధికారులు పట్టణంలో నీరు స్తంభించిన రోడ్లను పరిశీలించారు. స్థానిక అధికారులకు నీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. ఇంతవరకు బాగానే ఉంది....రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీ లకు నిధులు విడుదల నిలిపివేయడం తో పంచాయతీ కార్యదర్సులు నానా ఇబ్బందులు పడుతూ అప్పులు చేసి గ్రామ పంచాయతీ లను నెట్టు కోస్తుంటే జిల్లా అధికారులు నిధులు లేవని తెలిసి కూడా గ్రామ పంచాయతీ లలో అవి చేయండి ఇవి చేయండి అని ఆదేశాలు జారీ చేయడం తో నిధులు లేని పంచాయతీ కార్యదర్శుల పరిస్థితి పెనం మీది నుండి పోయిలో పడడం అనే సామెత చందంగా ఉంది. అంతంత మాత్రం జీత బత్యాలతో జీవనం సాగిస్తున్న చిన్నపాటి ఉద్యోగులు పెద్ద భారాన్ని మోస్తూ ప్రభుత్వానికి చెడ్డ పేరు రాకుండా పంచాయతీ లలో ప్రజలను మెప్పిస్తూ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పంచాయతీ పాలనను నెట్టుకోస్తున్నారు. ఉన్నత అధికారులు, ప్రజల మధ్య నలిగిపోతున్న పంచాయతీ కార్యదర్శుల గోడును పట్టించుకోని సంబంధిత జిల్లా అధికారులు ప్రభుత్వం దృష్టికి పంచాయతీ పాలన సమస్యలను తీసుకువెళ్లి గ్రామ పంచాయతీ ల అభివృద్ధి కి మెరుగైన కార్యదర్శుల పాలనకు సహకారం అందించాలని మండలంలో ని పలు పంచాయతీ ల ప్రజలు కోరుతున్నారు.




## సుజాతనగర్‌కు బదిలీపై వెళుతున్న సెక్రటరీ అనిల్



ఎన్ఎఫ్ఐడబ్ల్యూ ఆధ్వర్యంలో సన్మానం

లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) - మండలపరిధిలోని శేషగిరి నగర్ పంచాయతీలో గత ఐదు సంవత్సరాల నుండి సెక్రటరీగా విధులు నిర్వహించి సుజాతనగర్‌కు బదిలీపై వెళుతున్న అనిల్‌ని శేషగిరినగర్ ఎన్ఎఫ్ఐడబ్ల్యూ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనిల్‌కి ఉద్యోగం రావడం మొట్టమొదటి ఉద్యోగ బాధ్యత శేషగిరినగర్‌లో చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఎవరి మనసు నొప్పించకుండా, ఊరిలో ఎవరితో గొడవలు పడకుండా, అతని ఉద్యోగ బాధ్యతలు సక్రమంగా నిర్వహించేవారని తెలిపారు. ఎక్కడ డ్యూటీ చేసిన అదే మంచితనంతో ఉండాలని సిపిఐ, ఎన్ఎఫ్ఐడబ్ల్యూ, మహిళా సమైక్య నుండి కోరారు. ఈ కార్యక్రమంలో కరిష రత్నకుమారి, పాకాల లక్ష్మి, రేణిగుంట్ల లక్ష్మి, ధర్మ, వెంకన్న, కోటయ్య, మధుశీల, దేవి, ప్రమీల, సునీత, బుజ్జమ్మ, సొప్పరి లక్ష్మమ్మ, కడియాల బీబమ్మ, జంగం రాజమణి, వెంకటనరసమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం నూతన డిపో మేనేజర్‌గా యమ్.దేవేందర్ గౌడ్

కొత్తగూడెంటౌన్, సూర్య (మేజర్‌న్యూస్) - కొత్తగూడెం నూతన డిపో మేనేజర్‌గా యమ్.దేవేందర్‌గౌడ్ శనివారం బాధ్యతలు స్వీకరించినారు. వనపర్తి డిపో నుండి సిఐగా ప్రమోషన్ మీద కొత్తగూడెం డిపోకు వచ్చారని కొత్తగూడెం డిపో నుండి బాణాల వెంకటేశ్వరరావు హైదరాబాద్ బస్సుభవనకు బదిలీపై వెళుతున్నారు. ఈ సందర్భంగా నూతన డిపో మేనేజర్ సిబ్బందితో మాట్లాడి అందరూ కష్టపడి పని చేయాలన్నారు. అనంతరం గతంలో ఉన్న డిపో మేనేజర్ బాణాలు వెంకటేశ్వరరావు నూతన డిఎం ఎం.దేవేందర్ గౌడ్‌కి డిపో పరిస్థితిలను వివరించారు.



# గృహజ్యోతి పధకానికి గ్రహణం

**-విద్యుత్ శాఖ మాయాజాలం**
**-సున్నా బిల్లు కి గుండు సున్నా**
**-కాంగ్రెస్ ప్రభుత్వా నికి అప్రతిష్ఠ**

లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- గృహజ్యోతి పధకానికి గ్రహణం పట్టింది ..విద్యుత్ శాఖ అధికారులు మాయాజాలం చేస్తున్నారు...సున్నా బిల్లు కి గుండు సున్నా పెడుతున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వా నికి అప్రతిష్ఠ తెస్తున్నవిద్యుత్ శాఖ(ఈ ఆర్ ఓ )అధికారుల నిర్వాకం.....వివరాల్లోకి వెళితే కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు మనిఫిస్టో లో ప్రకటించి అధికారంలోకి వచ్చింది. దానిలో గృహ జ్యోతి పథకం ప్రాముఖ్యమైనది. మహిళలందరు కాంగ్రెస్ పార్టీ కి సీఎం రేవంత్ రెడ్డికి జే జె లు పలుకుతూ కాంగ్రెస్ ను అధికారంలోకి తెచ్చారు. సి ఎం రేవంత్ రెడ్డి అధికారంలోకి రాగానే గృహ జ్యోతి పథకం అమలు చేయాలని విద్యుత్తు శాఖ ను ఆదేశించారు . ప్రజాపాలన పథకం లో దరఖాస్తు చేసుకున్న వారి నుండి అర్హులైన లబ్ధిదారులను విద్యుత్ శాఖ అధికారులు ఎంపిక చేశారు. ఎంపిక చేసిన లబ్ధిదారులను ఆన్లైన్ ప్రక్రియ అంతా లోపభూయిష్టంగా జరిగిందని సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సరే ఎలాగో అతికష్టం మీద ఒక నెల సున్నా బిల్లు ఇచ్చారు. కానీ ఇప్పుడు జూన్ నెల బిల్లు వచ్చే సరికి విద్యుత్తు శాఖ నిర్లిప్తత స్పష్టంగా కనిపిస్తోంది. సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన విదంగా నెలకు 200 వందల లోపు యూనిట్లకు సున్న బిల్లు వర్తింపజేయాలి కానీ కొత్తగూడెంలో నేలకు 30రోజులు గడవకముందే 27 రోజుల కు మీటర్ రీడింగ్ తీపించి ఆవేరేజి బిల్లు అంటూ 200 యూనిట్లకంటే తక్కువ వచ్చిన తర్వాత కూడా మూడు రోజుల యూనిట్లు కలిపి బిల్లు



కట్టమనడం సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ఈ క్రమంలోనే లక్ష్మీదేవిపల్లి గ్రామంలో ఒక మహిళను గృహ జ్యోతి పథకం ఎంపికచేశారు. జూన్ నెల విద్యుత్ బిల్లు 27 రోజులకు188 యూనిట్లు వచ్చింది. కానీ బిల్లు కట్టాలని విద్యుత్ శాఖ ఆదేశించింది. ఈ విషయం కొత్తగూడెం (ఈ ఆర్ ఓ ) ఆఫీసు ఏ ఓ లావణ్య ను సంప్రదించగా విస్తుపోయే విషయం వెల్లడించారు. మీకు 27 రోజులకు బిల్లు తీశారు 30 రోజుల కు కట్టవలసిందే అని అన్నారు. మరి 30 రోజులకు బిల్లు ఎందుకు తీయలేదు అని అడగ్గా మాకు స్టాఫ్ లేరు, లక్షల్లో కరెంట్ బిల్లులు




30 రోజులకు తీయడం కుదరదు 25 రోజుల నుండి35 రోజుల వరకు బిల్లులు తీసి 30 రోజుల ఆవేరేజి బిల్లు కట్టాలన్నారు. కంప్యూటర్ జెనరేటడ్ బిల్లు మేము ఏంచేయాలేము అని నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారు.ఈ విధానం వల్ల లబ్దిదారులు 200 యూనిట్లు లోపు కరెంటు వాడుకున్న న్యాయం జరగడం లేదని లబ్ధిదారులు వాపోతున్నారు. విద్యుత్ శాఖ నిర్వాకం వలన గృహ జ్యోతి పథకం మసక బారుతుందని ప్రభుత్వ అప్రతిష్ఠ పాలౌతుందని లబ్దిదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు స్పందించి గృహ జ్యోతి పథకం బిల్లు లు సకాలం లో తీసి ఖచ్చితంగా అమలు చేయాలని లబ్దిదారులు కోరుతున్నారు.

## పరిస్థితులకనుగుణంగా పాఠశాల విద్యను రీ-ఆర్గనైజ్ చేయాలి

**- అంగన్వాడిలోనే 3వ తరగతి వరకంటే ప్రభుత్వ విద్యకు మంగళమే**
**- నూతన విద్యా విధానము-2020 అమలు చేస్తున్నట్లేనా?**
**- ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి**

కొత్తగూడెంటౌన్, సూర్య (మేజర్‌న్యూస్) - రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ మాయలో పడకుండా, తెలంగాణ పరిస్థితులకనుగుణంగా పాఠశాల విద్యను రీ-ఆర్గనైజ్ చేయాలని పాఠశాల విద్య-విశ్లేషణ పుస్తకంలో పేర్కొన్నట్లు ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిని కోరారు. ఈ నెల 19వ తేదీన విద్యావేత్తలతో నిర్వహించిన సమావేశములో అంగన్వాడి కేంద్రాలను ప్లే స్కూల్స్గా మార్చి, ఆ కేంద్రాలలోనే కె.జి. నుండి 3వ తరగతి వరకు, 4వ తరగతి నుండి 10వ తరగతి వరకు సెమీ రెసిడెన్షియల్ పద్ధతిలో స్కూల్సు నిర్వహిస్తామని తెలపడం ప్రభుత్వ పాఠశాల విద్యకు మంగళం పాడినట్లు అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతము ప్రభుత్వ పాఠశాలల్లో కె.జి. తరగతులు లేకపోవుట వలన తెలంగాణలో తల్లిదండ్రులు 3 నుండి 5 సంవత్సరాల మధ్య వయస్సు గల బాల, బాలికలను అంగన్వాడి కేంద్రాలకు కాకుండా, ప్రైవేటు పాఠశాలల్లోని కె.జి. తరగతులలో చేర్పిస్తున్నారని, దీనివలన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో ఎనోల్మెంటు గణనీయంగా తగ్గిపోతుందన్నారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో కె.జి. తరగతులు ప్రారంభించాలని తాను ఎమ్మెల్సీగా ఎన్నికైన నాటి నుండి శాసన మండలిలో అనేకసార్లు ప్రస్తావించినప్పటికి గత ప్రభుత్వము పెడచెవిన పెట్టిందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం విద్యను ప్రైవేటుపరం చేయాలనే దుష్టతలంపుతోనే నూతన విద్యా విధానము- 2020 తీసుకొచ్చి, అమలు చేస్తుందని, ఈ విద్యా విధాన పత్రంలోనే కెజి తరగతులు, 1, 2 తరగతులు అంగన్వాడి సెంటర్స్లో నిర్వహిస్తామనడంపై రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచన చేయాలని కోరారు. తెలంగాణలో కెజి నుండి 5వ తరగతి వరకు 100 నుండి 150 మంది విద్యార్థులుండే విధంగా ప్రాథమిక పాఠశాలల్ని రీ-ఆర్గనైజ్ చేసి, ప్రతి పాఠశాలలో ఏడుగురు టీచర్లు, హెడ్మాష్టర్, 10 గదులుండే విధంగా అభివృద్ధి చేస్తేనే ప్రభుత్వ బడులు ప్రైవేటు బడులకు ధీటుగా ఉంటాయని ఆశాభావం వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ బడులకు పంపిస్తారని, తెలంగాణ మోడల్ ఉండాలి గాని, పరాయి మోడల్ కావద్దని కోరుతున్నాను.

## గుమ్మడవెల్లి, పెద్దవాగు వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన కొత్తగూడెం ఆర్డీవో



కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) - జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ ఆదేశాల మేరకు శనివారం వరద ప్రభావిత ప్రాంతాలైన గుమ్మడవెల్లి, పెద్దవాగు పరిసర ప్రాంతాలను కొత్తగూడెం ఆర్డిఓ మధు పరిశీలించారు. వరదల వల్ల దెబ్బతిన్న ఇల్లు, వ్యవసాయ భూములలో ఇసుక మేటలను పరిశీలించి వరదల వల్ల నష్టపోయిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం ద్వారా సహాయం అందుతుందని ఆర్డిఓ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూర్తిగా దెబ్బతిన్న ఇల్లు 44, పాక్షికంగా దెబ్బతిన్న ఇల్లు 21, కచ్చా ఇల్లు 3, పశువుల కొట్టాలు 42 గుర్తించామని తెలిపారు. పూర్తిగా దెబ్బతిన్న గుడిసెలకు రూ.4100 లు, పాక్షికంగా దెబ్బతిన్న పక్కా గృహాలకు రూ.5200లు, కచ్చా ఇళ్లకు రూ.3200లు, పశువుల కొట్టాలకు రూ.2100లు ప్రభుత్వ ఆదేశాల మేరకు నష్టపరిహారం కింద మొత్తం రూ.394700 నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. పెదవాగు ప్రాజెక్టు వరద బాధితులకు గుమ్మడిపల్లి ప్రభుత్వ పాఠశాలలో పునరావాసం కల్పించి శుక్రవారం, శనివారం గ్రామపంచాయతీ కార్యాలయంలో వరద బాధితులకు భోజన ఏర్పాటు చేశామని తెలిపారు. గుమ్మడివల్లిలో ఎన్పీడీసీఎల్ సిబ్బంది ద్వారా విద్యుత్తు సరఫరా పునరుద్ధరించారు.వరద బాధితులకు అందుతున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు.



## పెద్దవాగు ప్రాజెక్ట్ వరదల వల్ల నష్టపోయిన రైతులను ఆదుకుంటాం

**- రైతులతో చరవాణిలో మాట్లాడిన కేంద్ర మంత్రులు**

కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)- బీజేపీ జిల్లా అధ్యక్షులు కేవీ రంగాకిరణ్ ఆధ్వర్యంలో అశ్వారావుపేట మండలంలోని పెద్దవాగు ప్రాజెక్టు వలన నష్ట పోయిన నారాయణపురం, గుమ్మడివల్లి, కొయ్యరంగాపురం, వడ్డెర రంగాపురం, ఖమ్మంపాడు, జగన్నాధపురం రైతులతో కలసి వరదల వల్ల పాడైపోయిన పొలాలను, ఫామ్ ఆయిల్ తోటలను పరిశీలించారు. అనంతరం బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రూతులను కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డితో ఫోన్లో మాట్లాడించారు. ఈ సందర్బంగా మంత్రితో రైతులు మాట్లాడుతు వారికీ జరిగిన నష్టం మొత్తం వివరించారు. స్పందించిన మంత్రి అధైర్య పడవదని కేంద్ర ప్రభుత్వం అన్ని రకాల సహాయ సహకారం అందిస్తుందని రైతులకు హామీనిచ్చారు. రైతులకు జరిగిన నష్టమును కూడ రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడుతానన్నారు. అదే విధంగా కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ రైతులతో మాట్లాడుతు మీ మనో ధైర్యాన్ని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా కొనియాడారన్నారు. ఎన్‌డిఆర్ఎఫ్ బృందాల వలనే తాము బ్రతికి ఉన్నామని రైతులు అన్నారు. రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో చర్చించి ఈ ప్రాజెక్ట్ కు శాశ్వత పరిస్కారం చేయవలసిందిగా రైతులు బండి సంజయ్ ని కోరారు.బీజేపీ జాతీయ నేత పొంగులేటి సుధాకర్ రెడ్డి నష్ట పోయిన రైతులతో ఫోన్ లో మాట్లాడి జరిగిన పూర్తి సమాచారం తెలుసుకున్నారు. రైతుల నష్ట పరిహారం కోసం జిల్లా అధికారులతో, జిల్లా మంత్రులతో మాట్లాడి సహాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పొనిశెట్టి వెంకటేశ్వర్లు, అశ్వారావు పేట మండల అధ్యక్షులు బండారి చంద్రశేఖర్, లక్ష్మిదేవిపల్లి మండల అధ్యక్షులు మాలోత్ గాంధీనాయక్, గిరిజన మోర్చ జిల్లా కార్యదర్శి మాలోత్ ప్రశాంత్ నాయక్, దమ్మపేట మండల ఇంచార్చ్ ప్రశాంత్, రైతులు రామారావు, కుమారస్వామి, మల్లికార్జునరావు, నాగరాజు, నాగేశ్వరావు, సత్యనారాయణ, శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థుల సర్వతో ముఖాభివృద్దే లక్ష్యం



టేకులపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) - విద్యార్థుల సర్వతో ముఖాభివృద్దే లక్ష్యంగా తల్లిదండ్రులు అందరూ తమ వంతు కృషి చేయాలనీ బొమ్మనపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల హెచ్.ఎం. ఎం.జ్యోతిరాణి కోరారు. శనివారం విద్యాశాఖ ఆదేశాల మేరకు జరిగిన పేరెంట్స్ టీచర్స్ మీటింగ్‌లో ఆమె మాట్లాడుతూ...తల్లిదండ్రులకు విద్యాశాఖ ఆదేశాల గురించి వివరించారు. పాఠశాల అభివృద్ధికి, పిల్లలకు బంగారు భవిష్యత్ కోసం తల్లిదండ్రులు, గ్రామస్తులు సహకరించాలని కోరారు. తల్లిదండ్రుల సమక్షంలో విద్యార్థుల నైపుణ్యతను ప్రదర్శించారు. ఈ సమావేశంలో అమ్మ ఆదర్శ కమిటీ అధ్యక్షురాలు ఎన్.భవాని, టీచర్ జె.పద్మ, ఐఆర్పీ టీచర్ నీరజ, అంగన్వాడీ టీచర్స్ విజయలక్ష్మి, విజయ, వివో రోజా, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# శ్రీ వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు

**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**
తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధి గాంచిన స్వయంభు జమలాపురం శ్రీవెంకటేశ్వర స్వామి వారికి శనివారం వేకువ జామున ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస్ శర్మ ఆధ్వర్యంలో అర్చకులు మురళీ మోహన శర్మ చక్రధర్ పంచా మృతాలతోఘనంగా సర్వంగాభిషేకం,ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారికి ముత్యాల కవచ అలంకరణ చేసి భక్తులకు దర్శనం కల్పించారు.శనివారం కావడంతో ఆలయానికి భక్తులు వేలాదిగా తరలివచ్చారు.మహిళా భక్తులు పొంగళ్ళ చేసి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ఎదుట నివేదన చేసి స్వామివారి మొక్కులు తీర్చుకున్నారు.స్వామి వారికి అలివేలు మంగా పద్మావతి అమ్మవార్లతో నిత్య కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదలను అందించారు.పద్మావతి అమ్మవారి ఆలయ అర్చకులు రఘురామకృష్ణ శాస్త్రి మాట్లాడుతూ స్వామి వారిని దర్శించుకున్న భక్తులు అందరూ కూడా పద్మావతి దేవి ఆలయాన్ని దర్శించుకుంటేనే జమలాపురం యాత్ర సఫలీకృతం అవుతుందని తప్పనిసరిగా భక్తులు



పద్మావతి అమ్మవారి ఆలయాన్ని దర్శించు కోవాలన్నారు.వచ్చిన భక్తులకు ఆలయ అన్నదానం సత్రంలో ఉచిత అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ ఉప్పల శ్రీరామచంద్ర మూర్తి,ఆలయ పర్యవేక్షకు రాలు కె విజయకుమారి, కృష్ణ ప్రసాద్,వేద పండితులు విజయ కృష్ణ,అనంతశయనా చార్యులు,సాయి అభిలాష్ సుదర్శనశాస్త్రి,సుబ్రహ్మణ్య శాస్త్రి,రాజీవ్ శర్మ, రమణబాబు ఆలయ సిబ్బంది,భక్తులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రంలో సామూహిక అక్షరాభ్యాసం

**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**
అంగన్వాడి కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందించే ప్రయోజనాలు సద్వినియోగంచేసుకోవాలని బనిగండ్లపాడు సెక్టార్ ఐసిడిఎస్ సూపర్వైజర్ టి సరిత తెలిపారు.సెక్టార్ పరిధిలోని బుచ్చిరెడ్డిపాలెం గ్రామంలోని రెండవ అంగన్వాడి కేంద్రంలో తెలంగాణ ప్రభుత్వం ఈనెల 15వ తేదీ నుండి నిర్వహిస్తున్న అమ్మ మాట- అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా శనివారం గర్భిణీలు, తల్లులు, చిన్నారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించి ర్యాలీ నిర్వహించారు.చిన్నారులకు సరిత ఆధ్వర్యంలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సి సి ఈ డే కార్యక్రమంలో నిర్వ హించారు.ఈ సందర్భంగా సరిత మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల ద్వారా బాలింతలకు,చిన్నారులకు, గర్భిణీలకు అందుతున్న ప్రయోజనాలను సద్విని యోగంచేసుకోవాలన్నారు.రెండున్నర సంవత్సరాలు నిండిన చిన్నారులందరినీ అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించాలన్నారు.మూడు సంవత్సరాల చిన్నారుల నుండి ఆరు సంవత్సరాల చిన్నారులకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా ఉన్నత మైన విద్య అందించే



విధంగా సిబ్బంది ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తు న్నారని తెలిపారు ప్రైవేటు పాఠశాల కన్నా అంగన్వాడి కేంద్రాల ద్వారానే చిన్నారులకు మెరుగైన విద్య అందుతుందని తల్లులు,బాలింతలు, గర్భిణీలకు, గ్రామస్తులకు వివరించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ కే కృష్ణ కుమారి, ఆయా వెంకటరమణ, తల్లులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# బైరవునిపల్లిలో తండ్రి జ్ఞాపకార్థం కుమారులు

## -నాన్నకు ప్రేమతో... నేడు విగ్రహావిష్కరణ



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**
మండల పరిధి లోని బైరవునిపల్లి లో కుమారులు తండ్రి జ్ఞాపకార్థం విగ్రహం ను ఏర్పాటు చేశారు.గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుండపనేని పరాంకుశరావు గత ఏడాది క్రితం మృతి చెందాడు.ఆయన కుమారులు గుండపనేని రాంచంద్రరావు, లక్ష్మణరావు లు తన తండ్రి మీద ప్రేమ తో విగ్రహం ను చేయించారు.ఏపీ లోని ఎన్టీఆర్ జిల్లా,తిరువూరు లో రూ.80 వేల తో ప్రత్యేకంగా తండ్రి విగ్రహం ను ఏర్పాటు చేయించారు. తమ పొలం వద్ద విగ్రహం కోసం ప్రత్యేకంగా నిర్మించిన మందిరం లో విగ్రహం ను ఏర్పాటు చేశారు. తల్లిదండ్రులను సక్రమంగా చూడని ఈ తరుణంలో నాన్న కు ప్రేమతో అన్నట్లుగా తండ్రి గుర్తుగా భారీ విగ్రహం ను ఏర్పాటు చేశారు.ఏడాది పూర్తైయిన సందర్భంగా విగ్రహంను ఆదివారం ఆవిష్కరణ కార్యక్రమమును నిర్వహించనున్నారు. తండ్రికి విగ్రహ ఏర్పాట్లు చూసిన...పలువురు కుమారులను అభినందించారు.

# ఉర్రూతలూగించిన పల్లె పాటలు

## -పాటలతో దద్దరిల్లిన భక్త రామదాస్ కళాక్షేత్రం






**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**
ఖమ్మం భక్త రామదాసు కళక్షేత్రంలో శనివారం రాత్రి జరిగిన పల్లె పాటల ప్రస్తానం పాగి పాటకు పాతికేళ్ళు కార్యక్రమంలో ప్రముఖ గాయకులు ఆలపించిన పల్లె పాటలు ప్రేక్షకులను ఉర్రూతలూగించాయి. గాయకుడు పాగి వెంకన్న పాటల ప్రస్తానం కు పాతికేళ్ళు నిండిన సందర్భంగా కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన నిర్వహించి ప్రారంభించాడు పాగి వెంకన్న పాటల ప్రస్థానంలో ఎన్నో వడిదుడుకులను చవిచూసాడని పాటని నమ్ముకుని జీవనం గడుపుతున్నాడని ప్రముఖ గాయకుడు గిద్దె రామ నరసయ్య అన్నారు. ఆయన వెంకన్నను హత్తుకుని పాట పాడుతూ ఆకట్టుకున్నాడు . ఎంతోమంది గాయకులు పల్లె పాటలు పాడి ప్రేక్షకులను అలరించారు.ఈ కార్యక్రమానికి ప్రముఖ జర్నలిస్టు చిర్రా రవి అధ్యక్షత వహించగా ప్రజా గాయకుడు యశ్వంత్ మేడం శేషగిరి జబర్దస్త్ రాజమౌళి లింగాల రవికుమార్ ముతమాల ప్రసాద్ గుద్దేటి వీరభద్రం ,నిర్మల పమ్మీరవి కొమర వెంకన్న తదితరులు పాల్గొన్నారు

# మృతునికి కుటుంబానికి ఎమ్మెల్యే బియ్యం వితరణ

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి జూలై 20,)మండలం సూర్యతండాలో ఇటీవల మృతి చెందిన జర్పుల శంకర్ కుటుంబానికి వైరా ఎమ్మెల్యే క్వింటా బియ్యం వితరణ చేశారు. స్థానిక నాయకులు శంకర్ కుటుంబ పరిస్థితిని ఎమ్మెల్యేకు వివరించటంతో స్పందించిన ఆయన బియ్యంను అందజేశారు. ఈ బియ్యాన్ని సూర్యతండా ఎంపీటీసీ భూక్యా పార్వతి, మాజీ ఎంపీపీ బానోత్ పద్మావతిలు బాధిత కుటుంబానికి అందజేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చందావత్ వినోద్, చందావత్ శంకర్, అంగోత్ రవి, చందావత్ హరిదాస్, ఠాగూర్, జర్పుల రవి, నాగు తదితరుల పాల్గొన్నారు.

# కూసుమంచి మండల ఎరువుల డీలర్ల కమిటీ ఎన్నిక ...



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...**
కూసుమంచి మండలం ఎరువులు విత్తనాలు పురుగు మందుల డీలర్ కమిటీ సమావేశం శుక్రవారం కూసుమంచి మండలంలోని పాలేరు లో జరిగింది ఈ కమిటీ సమావేశం మండలంలోని సుమారు 50 మంది ఫెర్టిలైజర్స్ డీలర్లు పాల్గొని నూతన మండల కమిటీ అధ్యక్ష కార్యదర్శులను మరియు జిల్లా కమిటీ ఈసీ మెంబర్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు మండల ఫెర్టిలైజర్ అసోసియేషన్ అధ్యక్షుడుగా ఇంటూరి నారాయణ కార్యదర్శిగా శ్యామ్ సుందర్ రెడ్డి జిల్లా ఈసీ కమిటీ సభ్యులుగా మహమ్మద్ రంజాన్ అలీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సమావేశంలో డీలర్లు తిరుపతిరావు ఇందుర్తి వెంకటరెడ్డి బండ్ల సోమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి హరీష్ రావు కన్నయ్య తాళ్లూరి శేఖర్ తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు కృషి చేయాలి





**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**
ప్రభుత్వ పాఠశాలల ను బలోపేతం చేసేందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని మండ్రాజుపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు టి.గురవయ్య కోరారు. పాఠశాలలో శనివారం ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల (పీటీయం) సమావేశం నిర్వహించారు. విద్యార్థుల ప్రగతి,హాజరు శాతం,ప్రవర్తన,పాఠశాల అభివృద్ధి తదితర అంశాలపై చర్చించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రవేట్ కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధన చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అందించే ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు ఇంటి వద్ద చదువుకోవటానికి పేరెంట్స్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుని రీడింగ్ కార్నర్ లను ఏర్పాటు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగుల్మీరా,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటి చైర్మన్ స్వరూప,అంగన్వాడీ టీచర్ సుజాత,తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఊరించి..... కంటతడి పెట్టించారు

## –కొప్పుల ఉపేందర్ రెడ్డి, బి ఆర్ ఎస్ మండల నాయకులు,–అర్హత ఉన్న అనేక మంది రైతులకు రుణమాఫీ జరగలేదన్నారు

## –ఇలాంటి రైతులు ఆందోళనలో ఉంటే సంబరాలు ఎందుకు అన్నారు

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :–**



రుణమాఫీ పై రైతులను 7 నెలలుగా ఊరించి కంటతడి పెట్టించారని బిఆర్ఎస్ మండల నాయకులు కొప్పుల ఉపేందర్ రెడ్డి. “చారా నా కోడికి బారాన మసాలా” అనే సామెతను తలపించేలా రుణమాఫీపై ప్రభుత్వం తీరు ఉన్నది అన్నారు అర్హత ఉన్న అనేక మంది రైతులకు రుణమాఫీ ఎందుకు జరగలేదో చెప్పే నాథుడే లేడని రైతుల గోడు వినే వారే లేరని అన్నారు. రుణమాఫీ జరగని రైతులు ఓవైపు ఆందోళనలో ఉంటే సంబరాలు ఎందుకని ప్రశ్నించారు. 40 లక్షల మంది లబ్ధిదారుల్లో 30 లక్షల మంది రైతులను మోసం చేసింది అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు వ్యవసాయ సీజన్లు కావస్తున్న రైతు భరోసా ప్రారంభిం చలేదన్నారు కౌలు రైతులకు, 15000 రైతు కూలీలకు 12000. వంటి హామీలు అమలు కాకుండా మభ్యపెడుతుంది అన్నారు ఇంతకాలం ప్రజలను దృష్టి మళ్లించిన రేవంత్ ప్రభుత్వం ప్రస్తుతం నిధులు దారి మళ్లింపునుకు పాల్పడుతుంది అన్నారుఅలాగే ఆరు గ్యారంటీలు ఎప్పటినుంచి హామలు చేస్తారో స్పష్టమైన తేదీలు ప్రకటించాలి. అప్పడి వరకు ఈ ప్రభుత్వాన్ని BRS పక్షాన నిలదిస్తూనే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని మట్టి కరిపించడం ఖాయమని ఆయన తెలిపారు.

# గౌరవ వందనం చేస్తున్న మిలిటరీ అధికారులు..

## –సైనిక లాంఛనాలతో ఆర్మీ జవాన్ అంత్యక్రియలు,–జై జవాన్ అంటూ నినాదాం చేస్తూ..

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి జూలై 20)కారేపల్లి మండలం భాగ్యనగర్‌తండాకు చెంది అర్మీ జవాన్ తేజావత్ బాలాజీ అంత్యక్రియలు శనివారం సైనిక లాంచనాలతో జరిపారు. ఆర్మీలో జవాన్‌గా అరుణాచల్ ప్రదేశ్ లోని ఇండో టిబెట్ బోర్డర్ 9వ బెటాలియన్ జనరల్ డ్యూటీ విధులు నిర్వహిస్తున్న తేజావత్ బాలాజీ(39) ఈనెల 10వ తేదిన సెలువుపై భాగ్యనగర్‌తండా వచ్చిన జవాన్ బాలాజీ అనారోగ్యం పాల్కె ప్లేట్ లేట్ కౌంట్ తగ్గింది. దీంతో హైదరాబాద్ తరలించి చికిత్స నిర్వహిస్తుండగా మృతి చెందాడు. పారామిలిటరీ ఇన్‌స్పెక్టర్ దిలీఫ్‌కుమార్ ఆధ్వర్యంలో బయలుదేరిన జవాన్ బాలాజీ అంతిమయాత్ర ర్యాలీలో మండలంలోని వివిధ ప్రాంతాలకు చెందిన వారు హాజరై జై జవాన్ అంటూ నినాదాలు చేశారు. అంత్యక్రియల సమయంలో ఆర్మీ అధికారులు మూడు రౌండ్లు గాలిలోకి కాల్పు జరిపి గౌరవ వందనం సమర్పించారు.



మృతదేహాన్ని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ సందర్శించి నివాళ్లు ఆర్పించారు. ఈసందర్భంగా గాయకుడు నాగేంద్రబాబు పాడి పాట అక్కడి వారిని కంటనీరు పెట్టించింది.


# రేషన్ షాపు డీలర్లు అందరూ సమయ పాలన పాటించాలి

## – చౌక ధరల దుకాణం డీలర్లు ఎం.ఎల్.ఎస్ పాయింట్ నందు కాటా సరిచూసుకోవాలి

## –అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

కలెక్టర్ ఆదేశాలు మేరకు శనివారం ప్రజ్ఞ హాలు నందు జిల్లా అదనపు కలెక్టర్ సమక్షంలో 9 మండలాల సత్తుపల్లి తల్లాడ కల్లూరు ఎర్రుపాలెం పెనుబల్లి వేంసూరు మధిర బోనకల్లు వైరా లకు సంబంధించిన డీలర్లతో సమావేశము నిర్వహించడం జరిగినది. ఇట్టి సమావేశంలో జిల్లాలోని చౌక ధరల దుకాణపు డీలర్లు అందరూ సమయపాలన పాటిస్తూ లబ్ధిదారులకు రేషన్ను సరఫరా చేయాలని అదేవిధంగా తమ యొక్క ఆతరైజేషన్ను షాపు నందు ఉంచాలని, స్టాక్ రిజిస్టర్ లో స్టాక్ వివరములను అప్డేట్ చేయాలని అదేవిధంగా ఆర్థరైజేషన్ లో ఉన్న నామినీలు మాత్రమే సహాయక రంగా ఉండాలని సూచించడం జరిగినది . అదేవిధంగా ప్రతి చౌక ధరల దుకాణం డీలరు ఎం.ఎల్.ఎస్ పాయింట్ నందు కాటా సరిచూసుకొని సరైన తోకంతో రేషన్ బియ్యం ను లోడు చేసుకోవలసినదిగా తెలపడం జరిగినది. ఈపాస్ మిషన్ నందు రేషన్ బియ్యం యొక్క హెచ్చుతగ్గులు ఉన్నచో అట్టి సంబంధిత డీలర్లై 6.ఏ కేసు నమోదు చేసి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది, కావున చౌక ధరలు దుకాణపు డీలర్ల అందరూ పై సూచనలను విధిగా పాటిస్తూ లబ్ధిదారులకు సమయమునకు రేషన్ బియ్యం ను సరఫరా చేయవలెను.ఇట్టి సమావేశమునకు జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్ , పౌరసరఫరాల తనిఖీ అధికారులు కార్యాలయపు సిబ్బంది,





అదేవిధంగా జిల్లా రేషన్ డీలర్ల అధ్యక్షులు బానోత్ వెంకన్న, సెక్రెటరీ షేక్ జామియా అదేవిధంగా పైన తెలుపబడిన 9 మండలాలకు సంబంధించిన డీలర్లు అందరూ ఇట్టి సమావేశమునకు హాజరయ్యారు.

# నాలుగు అడుగులు పెరిగిన వైరారి జర్వాయర్ నీటిమట్టం



**వైరా సూర్యమేజర్ న్యూస్:ః–**

ఇటీవల కురిసిన వర్షాలకు శనివారం వైరా రిజర్వాయర్ లో4 అడు గుల మేర పెరిగిన నీటిమట్టం రిజర్వాయర్పూర్తిస్థాయి నీటిమట్టం 18.3అడుగులు ప్రస్తుత నీటిమట్టం 9 అడుగులకుచేరినది.

# సాయినాధుని మందిరంలో శ్రీదేవి , భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి “కళ్యాణ మహొత్సవము”













**సూర్యమేజర్ న్యూస్:ః–** ఖమ్మం గాంధీచౌక్ శ్రీ వరప్రధాత షిర్డీసాయి మందిరంలో నిర్వహి స్తున్న గురుపౌర్ణమి వేడుకలలో భాగంగా శనివారం శ్రీ సాయినాధ్ స్వామి వారికి “తులసి దళములతో అర్చన” , శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి “కళ్యాణ మహొత్సవము” జరిగింది . భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణని తిలకించారు . ఈ కార్యక్రమంలో మందిర చైర్మన్ వేములపల్లి వెంకటేశ్వరరావు , కార్యదర్శి అర్వపల్లి నిరంజన్ , కోశాధికారి కురువెళ్ల జగన్మోహన్రావు , పొట్టి ప్రసాద్ , కాకరపర్తి సూరి , భజన నాగేశ్వరరావు మరియు అనేకమంది సాయినాధుని భక్తులు , సభ్యులు పాల్గొన్నారు.